# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 149, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -10 - ఆగష్టు - 2025


## ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు

### గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడమే కారణం

రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు

ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం

తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య

దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి




# అన్ని వ్యవస్థలనూ ఆధునికీకరించాలి

## మూసీలోకి శుద్ధి చేసిన నీరు..

- మూసీ పునరుజ్జీవమే వరదకు పరిష్కారం
- నగరంలో ఎక్కడ వర్షం పడినా వరద నీరు మూసీలోకి చేరేలా అనుసంధానం జరగాలి
- మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్ 55 కి.మీ. పొడవునా మూసీ పునరుద్ధరణ

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవమే వరద సమస్యకు శాశ్వత పరిష్కారమని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు. రాజధానిలో భారీ వర్షాలు కురిసినా తట్టుకునేందుకు వీలుగా వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. వర్షాలతో నగరం అతలాకుతలం కాకుండా... జనజీవనం మిగతా..2లో



రాజధానిలో తాగునీరు, వరద నీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలకు సంబంధించి మరో వందేళ్ల అవసరాలను అంచనా వేసుకొని కొత్త ప్రణాళిక సిద్ధం చేయండి. ఎంత వర్షం పడినా గ్రేటర్ హైదరాబాద్‌లో నీరు నిల్వ ఉండకూడదు. వరద నీటితో ముంపు ఏర్పడకూడదు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండాలి.




## రాజకీయాలు వద్దనుకుంటున్నా

### మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

తనకు 73 సంవత్సరాలు వచ్చాయన్న మల్లారెడ్డి

వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో ఉన్నానని వెల్లడి

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానన్న మల్లారెడ్డి

ఇక ఏవైపు చూడాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

## ధైర్యం ఉంటే ముఖాముఖి చర్చకు రావాలంటూ కేటిఆర్‌కు సవాల్




కేటీఆర్ హెచ్చరికలకు బండి సంజయ్ కౌంటర్

కేటీఆర్ లీగల్ నోటీసుల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్న బండి సంజయ్

చీకటి రహస్యాలు బయటపడతాయంటూ కేటీఆర్‌పై బండి సంచలన ఆరోపణలు

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వివాదం నేపథ్యంలో కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై

## తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ సిద్ధం



హైదరాబాద్: తెలంగాణలో రూ.80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించింది. సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖత తెలిపింది. రాష్ట్రంలో 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి అవకాశం ఉందని సీఎంకు ఎన్టీపీసీ బృందం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## నేడు బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

ఆదివారం నాడు కర్ణాటకలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

బెంగళూరు నుంచి మూడు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం

నమ్మ మెట్రో రెండో దశలో 'ఎల్లో లైన్'ను జాతికి అంకితం

సుమారు రూ. 15,610 కోట్లతో మెట్రో మూడో దశకు శంకుస్థాపన

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బెంగళూరు-బెళగావి మధ్య రైలు సేవలు

కొత్త ప్రాజెక్టులతో బెంగళూరులో భారీగా పెరగనున్న కనెక్టివిటీ



బెంగళూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెంగళూరు నగర వాసులకు ఒకే రోజు రెండు కీలకమైన కానుకలు అందించ నున్నారు. నగరంలో అత్యంత కీలకమైన మెట్రో



ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం ఉదయం 11 గంటలకు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ 3 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. వీటిలో బెంగళూరు-బెళగావి, మిగతా..2లో

# ఇది దేవుడు సృష్టించిన అద్భుతం... మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా

## గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయింది

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన

గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన

ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు

గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం

అరకు కాఫీ, పసుపు వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి




అమరావతి: గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన మిగతా..2లో




## ఢిల్లీలో భారీ వర్షాలు... గోడ కూలి 8 మంది మృతి

ఢిల్లీలో కుండపోత వర్షం

జైత్‌పూర్ ప్రాంతంలోని మురికివాడలో కూలిన గోడ

ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి

భారీ వర్షాలతో స్తంభించిన జనజీవనం, ట్రాఫిక్ జామ్

# ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం

గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు




హైదరాబాద్: రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.

# ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం



అమరావతి: అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై వారితో చర్చించి నేడు నిర్ణయాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

### ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం: లోకేశ్

మంత్రి లోకేశ్ గిరిజనులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వివరించారు. భవిష్యత్‌లోనూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు.

# ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు

ఢిల్లీ: దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది. ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది. అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి.

## రాజకీయాలు వద్దనుకుంటున్నా
# మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ వైపా అనేది కాదని... ప్రస్తుతం తాను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని... వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకునే ఆలోచనలో ఉన్నానని చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని... ఈ వయసులో ఏవైపూ చూడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని... ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పారు. ఆ తర్వాత రాజకీయం వద్దనుకుంటున్నానని... ప్రజలకు సేవ చేస్తూ కాలేజీలు, యూనివర్శిటీలు నడిపిద్దామనుకుంటున్నానని తెలిపారు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు... గోడ కూలి 8 మంది మృతి

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నారులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరి నగర్ మురికివాడలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. మృతులను ముట్టు అలీ (45), రబీబుల్ (30), షబీబుల్ (30), రుబీనా (25), డాలీ (25), హషిబుల్, రుఖ్సానా (6), హసీనా (7)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే వారు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాత ఇనుము వ్యాపారులు నివసించే ఈ మురికివాడలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు.

స్తంభించిన జనజీవనం, విమానాలు ఆలస్యం

భారీ వర్షాల కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. రాఖీ పండుగ రద్దీకి తోడు వర్షం కూడా తోడవడంతో పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మధుర రోడ్, కన్నాట్ ప్లేస్ సహా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావం విమాన సర్వీసులపైనా పడింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 130కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్‌రాడార్ డేటా వెల్లడించింది. ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు విమాన స్టేటస్ చెక్ చేసుకోవాలని, తగినంత సమయంతో విమానాశ్రయానికి చేరుకోవాలని ఎక్స్ వేదికగా కోరాయి. ఇదిలా ఉండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి రెయిన్ అలర్ట్ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించింది.

## నేడు బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు
# ప్రారంభించనున్న ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

వీటిలో బెంగళూరు-బెళగావి, అమృత్‌సర్-శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా, నాగ్‌పూర్ (అజ్నీ)-పుణె మార్గాల్లో నడిచే రైళ్లు ఉన్నాయి. దాంతో, కర్ణాటక రాష్ట్రం నుంచి నడిచే వందే భారత్ రైళ్ల సంఖ్య 11కి పెరిగింది. అంతేకాదు... బెంగళూరు-బెళగావి మధ్య ప్రీమియం రైలు సేవలకు సంబంధించి ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. ఈ కొత్త రైలుతో ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట వరకు తగ్గనుంది. ఈ రైలు ఉదయం 5:20 గంటలకు బెళగావిలో బయలుదేరి మధ్యాహ్నం 1:50 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 10:40 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. ఏసీ చైర్ కార్ టికెట్ ధర రూ. 1,575 కాగా, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 2,905గా ఉంది. రైళ్ల ప్రారంభోత్సవం అనంతరం, మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని మోదీ పట్టణ కనెక్టివిటీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తారు. బెంగళూరు మెట్రో రెండో దశలో భాగంగా నిర్మించిన 'ఎల్లో లైన్'ను ఆయన జాతికి అంకితం చేస్తారు. సుమారు రూ. 7,160 కోట్ల వ్యయంతో, 19 కిలోమీటర్ల పొడవున 16 స్టేషన్లతో ఈ మార్గాన్ని నిర్మించారు. ఆర్వీ రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మీదుగా బొమ్మసంద్ర వరకు ఈ లైన్ అందుబాటులోకి వస్తుంది. ఈ లైన్ ప్రారంభంతో బెంగళూరులో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 96 కిలోమీటర్లకు పైగా విస్తరించనుంది. అంతేకాకుండా, సుమారు రూ. 15,610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బెంగళూరు మెట్రో ఫేజ్-3 ప్రాజెక్టుకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల పొడవున 31 ఎలివేటెడ్ స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధాని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కొత్త ప్రాజెక్టులతో ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడటంతో పాటు, ప్రయాణికులకు వేగవంతమైన, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభూతి లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ధైర్యం ఉంటే ముఖాముఖి చర్చకు
# రావాలంటూ కేటీఆర్‌కు సవాల్

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వివాదం నేపథ్యంలో కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌ను ట్విట్టర్ టిల్లుగా సంబోధిస్తూ.. అక్రమాలను మర్చిపోయి లీగల్ నోటీసుల గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. లీగల్ నోటీసుల వెనక దాక్కుంటూ మాట్లాడే నీకు ధైర్యం లేదని, గతంలో కూడా ఇదే ప్రయత్నం చేసి విఫలమయ్యావని సంజయ్ విమర్శించారు. కేటీఆర్ చిల్లర చేష్టలకు తాను భయపడేది లేదని, ధైర్యం ఉంటే ముఖాముఖి చర్చకు రావాలంటూ సంజయ్ సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని సంజయ్ అన్నారు. రాఖీ పండుగ నేపథ్యంలో కేటీఆర్ సొంత చెల్లెలు కూడా భయంతో పారిపోతోందని ఎద్దేవా చేశారు. ఆమె స్వయంగా ఫోన్ ట్యాపింగ్‌ను అంగీకరించిందని సంజయ్ అన్నారు. 48 గంటలు గడువు అంటున్నావ్ కానీ, నీ సమయం సమీపిస్తోందని, నీ చీకటి రహస్యాలు ఒక్కొక్కటిగా బయటపడతాయని అన్నారు. దాక్కోవడానికి కూడా కేటీఆర్‌కు ఎక్కడా చోటు ఉండదని సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వివాదం నేపథ్యంలో కేటీఆర్, బండి సంజయ్ మధ్య రాజుకుంటున్న రాజకీయ, వ్యక్తిగత విమర్శలు ఎంత దూరం వెళ్తాయనేది ఆసక్తికరంగా మారింది.

## సోదరి లేని నాకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు: నారా లోకేశ్




మంగళగిరి: అందరి ఆశీస్సులతో మంగళగిరిని నంబర్ 1గా తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సోదరి లేని తనకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు అని అన్నారు. ఉండవల్లి నివాసంలో మంత్రికి మంగళగిరి మహిళలు పెద్ద ఎత్తున రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయన్నారు. "మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. మంగళగిరిలో త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం" అని పేర్కొన్నారు.

# ఇది దేవుడు సృష్టించిన అద్భుతం...
# మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా

మొదటి పేజి తరువాయి




ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# అన్ని వ్యవస్థలనూ ఆధునికీకరించాలి

మొదటి పేజి తరువాయి



వర్షాలతో నగరం అతలాకుతలం కాకుండా... జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండాలంటే అత్యవసరంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరముందని అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను తీసుకున్నారు. వరద ప్రవాహానికి అడ్డంకులు ఉన్నందునే.. నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు.

అన్ని వ్యవస్థలనూ ఆధునికీకరించాలి

"హైదరాబాద్‌లో ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీలు 5 సెంటీమీటర్ల వర్షం పడితే తట్టుకునే పరిస్థితి లేదు. ఒక్కోసారి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతోంది. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. జూన్ నుంచి ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో సాధారణంతో పోలిస్తే 16 శాతం వర్షపాతం ఎక్కువగా నమోదైంది. వాతావరణ మార్పులే ఇందుకు ప్రధాన కారణం. భారీ వర్షాలతో తలెత్తే విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు.. విపత్తుల నివారణ, నిర్వహణ ప్రణాళికను సమర్థంగా అనుసరించాలి.

మూసీలోకి శుద్ధి చేసిన నీరు..

డ్రైనేజీల ద్వారా వచ్చే నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసి.. మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహం ఉండేలా శాశ్వత ప్రణాళికలు ఉండాలి. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలు, ఇతర అవసరాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా వినియోగించుకునే వీలుంటుంది. వందేళ్ల పాటు మహానగరంలో వరద సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే.. మూసీ పునరుజ్జీవమే ముఖ్యం. ఈ ప్రాజెక్టును వరద నీటి నిర్వహణకు వీలుగా డిజైన్ చేయాలి. ఆ దిశగా పనులు చేపట్టాలి.

మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ముఖ్యంగా పాతనగరంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు పెడెస్ట్రియల్ జోన్‌ను ఏర్పాటు చేసి.. పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టాలి. చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి ప్రాంతాల్లో మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి" అని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, పురపాలక శాఖ కార్యదర్శి ఇలంబర్తి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

55 కి.మీ. పొడవునా మూసీ పునరుద్ధరణ

హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల పొడవునా మూసీని పునరుద్ధరించటం ద్వారా పరీవాహక ప్రాంతంతో పాటు.. నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలు, కాలనీలు సురక్షితంగా ఉంటాయి. లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురికావు. నీటి ప్రవాహానికి ఎక్కడా అడ్డంకులు ఉండకూడదు. అవుటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా నగరంలోని అన్ని వైపుల నుంచి వర్షపు నీరు మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. హుస్సేన్‌సాగర్, దుర్గం, మీరాలం.. ఇలా అన్ని చెరువులు, కుంటలను నాలాల ద్వారా మూసీకి అనుసంధానం చేయాలి. చెరువుల పునరుద్ధరణ, నాలాల వెడల్పు ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తవ్వాలి.

# అవన్నీ అవాస్తవాలు.. నేనెవరినీ కలవలేదు: చిరంజీవి



హైదరాబాద్: సినీ కార్మికుల వేతనాల పెంపు అంశం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి స్పందించారు. శనివారం తనని సినీ కార్మికులు కలిశారంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. తన మూవీ షూటింగ్ కార్మికులకు వేతనం పెంచి ఇస్తామని చిరంజీవి హామీ ఇచ్చారంటూ వస్తున్న వార్తలను ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకొంటున్న కొంతమంది వ్యక్తులు మీడియాలోకి వెళ్లి, నేను వారిని కలసి, 30% వేతన పెంపు వంటి వారి డిమాండ్లను అంగీకరించానని తప్పుడు ప్రకటనలు చేయడం నా దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా అసలు నిజం ఏంటో స్పష్టంగా చెప్పదలచుకున్నాను. నేను ఫెడరేషన్‌కి చెందిన ఎవరినీ కలవలేదు. ఇది పరిశ్రమ మొత్తానికి సంబంధించిన విషయం. వ్యక్తిగతంగా అయినా, నేను సహా, ఏకపక్షంగా ఇలాంటి సమస్యలకు హామీ ఇవ్వడం లేదా పరిష్కారం చూపడం సాధ్యం కాదు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఫిల్మ్ ఛాంబరే అగ్ర సంస్థ. అన్ని వర్గాలతో చర్చలు జరిపి న్యాయ సమ్మతమైన పరిష్కారానికి రావడం ఫిల్మ్ ఛాంబర్ సమష్టి బాధ్యత. అంతవరకూ అన్ని పక్షాల్లో గందరగోళం సృష్టించే ఉద్దేశంతో చేసిన ఇలాంటి నిరాధారమైన ప్రకటనలను నేను ఖండిస్తున్నాను. దయచేసి గమనించండి" -ఎక్స్‌లో చిరంజీవి పోస్ట్. సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు - ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తాము కోరినట్లుగా నిర్మాతలు.. వేతనాల్ని 30శాతం పెంచి ఇవ్వాల్సిందేనని గత కొద్దిరోజులుగా పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఖండించింది. శాశ్వత పరిష్కారం, మెరుగైన భవిష్యత్తు కోసం అంతా ఐక్యతతో ఉండాలని నిర్మాతలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులు చిరంజీవిని కలిశారంటూ వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

## పాక్‌కు చెందిన 5 యుద్ధ విమానాలు కూల్చేశాం

బెంగళూరు: పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు భారత్ గట్టి దెబ్బకొట్టింది. మన సైన్యం జరిపిన మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ ఆపరేషన్‌పై తాజాగా వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. 'సిందూర్ ' సమయంలో పాక్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలనుమన సైన్యం కూల్చేసినట్లు తెలిపారు. దాయాది వాయుసేన సామర్థ్యానికి జరిగిన నష్టంపై భారత్ ప్రకటన చేయడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం. అది చాలా హై-టెక్ యుద్ధం. కేవలం 80-90 గంటల్లోనే మా లక్ష్యాల్లో చాలావరకు సాధించాం. యుద్ధం ఇలాగే కొనసాగితే.. భారీ మూల్యం తప్పదని వారికి (పాక్) అర్థమైంది. అందుకే కాళ్ల బేరానికి వచ్చారు. చర్చలు జరుపుదామని సందేశమిచ్చారు. మేం దానికి అంగీకరించాం" అని ఏపీ సింగ్ తెలిపారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన కనీసం ఐదు యుద్ధ విమానాలను కూల్చేశాం. మరో పెద్ద విమానాన్ని కూడా ధ్వంసం చేశాం. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్‌ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్-16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్-400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు.

# శాంతి కోసం భూభాగాన్ని వదులుకోం
## ట్రంప్ వ్యాఖ్యలపై జెలెన్‌స్కీ మండిపాటు

ఢిల్లీ: మూడున్నరేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెర పడేలా చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే వచ్చేవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో భేటీకి సిద్ధమవుతున్న ఆయన.. శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి ఉంటుందనే సంకేతాలిచ్చారు. అయితే దీన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తోసిపుచ్చారు. శాంతి కోసం భూభాగాన్ని వదులుకోబోమని తేల్చిచెప్పారు. ఆగస్టు 15న అలస్కా వేదికగా పుతిన్‌తో భేటీ కానున్నట్లు ట్రంప్ తన ట్రూత్ ఖాతాలో వెల్లడించారు. దీనిపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. "అందుకు (శాంతి ఒప్పందం కోసం) కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, మార్చుకోవడం జరుగుతుంది. ఇరుపక్షాలకు మేలు జరిగేలా ఈ భూభాగాల మార్పిడి ఉంటుంది" అని ట్రంప్ వెల్లడించారు. అయితే, ఏయే ప్రాంతాలను మార్చుకుంటారు? ఎవరు ఏ భూభాగాలను తీసుకుంటారు? అనే వివరాలను ఆయన చెప్పలేదు. వాస్తవానికి అలస్కాలో పుతిన్, జెలెన్‌స్కీతో త్రైపాక్షిక భేటీ నిర్వహించాలని ట్రంప్ భావించారు. ఇటీవల యూఎస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యా పర్యటన సమయంలోనూ ఇదే విషయాన్ని ప్రతిపాదించారు. కానీ, దీనిపై క్రెమ్లిన్ నుంచి ఏ స్పందన రాలేదని సమాచారం. దీంతో తొలుత పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ట్రంప్-పుతిన్ భేటీ వార్తలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోం. శాంతి స్థాపన కోసం నిర్వహించే సమావేశాల్లో మా గళాన్ని వినిపించాల్సిందే. అంతేగానీ, ఆక్రమణదారులకు ఉదారంగా మా భూభాగాన్ని వదులుకోలేం. ఉక్రెయిన్ లేకుండా జరిపే చర్చల్లో ఏ పరిష్కారాలు నిర్ణయించినా అవన్నీ శాంతికి వ్యతిరేకమే. వాటితో సమస్య తీరదు. ఆ నిర్జీవ పరిష్కారాలు ఏమాత్రం పనిచేయవు" అని జెలెన్‌స్కీ మండిపడ్డారు.

## అంతర్జాతీయ స్థాయికి అరకు కాఫీ..
## బ్రాండింగ్ బాధ్యతలు స్వీకరించిన టాటా




అమరావతి: ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి మరింత బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే కాకుండా, ఆదివాసీల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మొత్తం 21 ఒప్పందాలు జరిగాయి. వీటిలో అత్యంత కీలకమైనది, ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థతో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చేసుకున్న ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ఆర్గానిక్ అరకు కాఫీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను టాటా స్వీకరించనుంది. ఇది అరకు కాఫీ ఖ్యాతిని కొత్త శిఖరాలకు చేర్చగలదని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కాఫీ సాగును ప్రోత్సహించేందుకు ఐటీసీ సంస్థ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే 4,010 హెక్టార్లలో కాఫీ సాగు చేస్తున్న ఐటీసీ, అదనంగా మరో 1,600 హెక్టార్లలో సాగును విస్తరించనుంది. గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఓయో హోమ్స్, హోమీ హట్స్ ముందుకొచ్చాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివృద్ధి, నిర్వహణ కోసం ఈ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. దీని ద్వారా పర్యాటకులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది. ఏపీ గిరిజనోత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు పరిచయం చేసే లక్ష్యంతో అమెరికాకు చెందిన హాతీ సర్వీసెస్ ఎల్ఎల్‌సీ సంస్థతో జీసీసీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికాలో జీసీసీ రిటైల్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా గిరిజన ఉత్పత్తుల విక్రయానికి ట్రైఫెడ్‌తో కలిసి జీసీసీ రిటైల్ షోరూమ్‌లను ఏర్పాటు చేయనుంది. ఇవే కాకుండా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర రబ్బరు బోర్డు, చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్ కో సంస్థ, పసుపు ప్రాసెసింగ్ కోసం ఎక్విప్ సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలన్నీ గిరిజనులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచడం, వారి ఉత్పత్తులకు సరైన ధర కల్పించడం, పర్యాటక రంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగాయి.

# ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో - కడిదల రామారావు (శుభోదయం న్యూస్): శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని హనుమకొండ భవాని నగర్ యందు మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులు, మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డికి రాఖీకట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదరుడు - సోదరి అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగా రాఖీ పండుగ సోదరాభిమానాలకు, సాంస్కృతిక విలువలకు ప్రతీక. ఇలాంటి పండుగలు మన మధ్య ప్రేమ, ఐక్యతను పెంచుతాయి అని అన్నారు. సోదరులు తమ సోదరీమణులను రక్షించుకోవడం, సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇస్తారకుల పీరయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లో భాగంగా శ్రావణ మాసం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో భాగంగా ఈ సంవత్సరం కూడా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మహా అన్నదాన కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంగ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా

# ఆత్మీయ అనురాగాలతో రాఖీ పండుగ

## ప్రేమానురాగాలతో రాఖీలు కట్టిన ఆడపడుచులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 9:- ప్రపంచంలో ఎన్నో రకాల బంధాలు ప్రేమలు ఒక జీవితో మరొక జీవికి ముడి వేయపడతాయని అనుభవాల శాస్త్రాలు తెలుపుతాయి. తల్లి తండ్రి ప్రేయసి ప్రేమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రపంచంలో కొనలేనిది తల్లి ప్రేమ అయితే తల్లికి మరో రూపంగా తోబుట్టువైన చెల్లెలి అనురాగం విడదీయరానిధిగా ఉంటుంది. చెల్లెలిని వేరే ఇంటికి పెళ్లి చేసి పంపించిన ఆమె బంధాలు తల్లిదండ్రులతో కన్నా అన్నదమ్ములతోనే తరతరాలుగా ఉంటుందని అన్నాచెల్లెల ఆత్మీయ బంధం దానికి ప్రతిరూపంగా రాఖీ పండుగ. తెలంగాణ ప్రాంతంలో ఎంతో అనురాగంతో కొనసాగుతుంది. రామాయంపేట పట్టణంలో మండల పరిధిలోని కాకుండా ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున ఆడపడుచులు రాఖీలు కొనుగోలు కాకుండా పూలు పండ్లు మిఠాయిలు రామాయంపేట 44వ రహదారి కోలాహలంగా మారింది. రాఖీ దుకాణంలో భారీగా కొనుగోలు జరిగాయి. ఇదే కాకుండా శనివారం ఉదయం నుండి ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు తమ తోబుట్టువులు కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్న చిన్నపిల్లలను చంకలో వేసుకొని వారికోసం పండ్లు స్వీట్లు రాఖీలు తీసుకొని బస్సుల్లో ఆటోల్లో తమ సహాయకుల బైకులపై వెళ్లి ఎంతో ఆత్మీయత అనురాగం ప్రేమానురాగాలతో తమ అన్నదమ్ములకు మంగళహారతులు ఇవ్వడం జరిగింది. ఆదివారం నాడు అక్కా చెల్లెల్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. ఇచ్చే కానుకల కన్నా వారి శ్రేయస్సు కోరి తమ బంధం తరతరాలుగా ఇలా ఉండాలని ఆడపడుచుల ఈ అద్భుత కార్యక్రమం రక్షాబంధన్ అని చెప్పవచ్చును.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 9:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు అశోక్ సింఘాల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత అధికారి రామన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సోదరులు మరియు సోదరీమణుల మధ్య బంధాన్ని సూచించే ఒక ముఖ్యమైన పండుగ రాఖీ పౌర్ణమి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కూడా ఈ పండుగను ప్రతి ఏటా జరుపుకుంటుందన్నారు. ఇందులో రక్షా బంధన్ సామాజిక ఐక్యత మరియు సోదరభావాన్ని పెంపొందించే ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావించడం జరుగుతుందన్నారు. రక్షా బంధన్ ను సామాజిక ఐక్యత మరియు సోదరభావాన్ని పెంపొందించడానికి ఒక సాధనంగా భావిస్తుందన్నారు. రక్షా బంధన్ సందర్భంగా సమీప ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఇక్కడ స్వయంసేవకులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటారన్నారు. ఆ ఒకరికొకరు రాఖీలు రక్షా బంధన్ కేవలం అన్నదమ్ముల మధ్య బంధాన్ని జరుపుకోవడమే కాకుండా కుటుంబ విలువలను పటిష్టం చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ఒకరికొకరు రాఖీలు కట్టుకోవడం ద్వారా ఐక్యతను చాటుకున్నారన్నారు. ప్రతినిధులతో రక్షా బంధన్ ను జరుపుకోవడం ఇది ప్రపంచవ్యాప్తంగా సోదరభావాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రయత్నమని తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# రైతు భీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 9:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం మరియు మండల రైతులు రైతు భీమా పథకం క్రింద 5 లక్షల రూపాయల ఉచిత భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం నాడు మండల వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. ఇంతకు ముందు రైతు భీమా చేసుకున్న రైతులు ఎవరైనా నామినీలు మార్చాలనుకుంటే మార్చుకోవచ్చని పేర్కొన్నారు. రైతు బీమాకు కావలసిన పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డ్ జిరాక్స్ నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ రైతు భీమా దరఖాస్తు ఫారం పైన తెలిపిన పత్రాలు తీసుకొని మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి ఈ నెల 13 వరకు స్వయంగా రైతులు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని, లేనిచో దరఖాస్తులు తీసుకోబడవని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ మరియు మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచారు.

## నేడు కోనాపూర్ ప్రాంతంలో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 9:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనపూర్ ప్రాంతంలో నేడు ఆదివారం నాడు 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున కోనాపూర్, చిన్నతాండ, రాయాలపూర్ మరియు కోనపూర్ పారిశ్రామిక ప్రాంతం పరిధిలోకి వచ్చే గ్రామాల ప్రజలు రైతులు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని రామాయంపేట ఏఈ తిరుపతిరెడ్డి తెలియపరచారు.

## రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ పనులు

# వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




సంగారెడ్డి, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబోయే రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు మొత్తం ఐదు ప్యాకేజీలుగా




ఈ రహదారిని నిర్మించనున్నారు. దీనికోసం సంగారెడ్డి జిల్లా పరిధిలో భూమిని సేకరించాలని నిర్ణయించారు. సంగారెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లా అధికారుల నుండి రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, ఆందోల్ ఆర్డీవో పాండు, గజ్వేల్ మేనేజర్ నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ శ్రీహరి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

# నివాసంలో రాఖి పండుగ వేడుకలు

### జిఎంఆర్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన సోదరీమణులు..



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సోదరి సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సంబరాలు కనువిందు చేశాయి. రాఖీ పండుగ పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారి సోదరీమణులు నర్సమ్మ, సువర్ణలు ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు తమ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిలకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. వీరితోపాటు గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె కొలన్ రాజేశ్వరి రెడ్డి తమ సోదరుడు గూడెం విక్రం రెడ్డికి రాఖీ కట్టారు. కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె రుధిర, గూడెం విక్రం రెడ్డి కుమార్తె మహిరలు వారి సోదరులు అక్షయ్ రెడ్డి, నిహాన్ రెడ్డి లకు రాఖీలు కట్టారు. కుటుంబమంతా రాఖీ పండుగ సంబరాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అక్కా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాల సూచికగా నిర్వహించుకుని గొప్ప పండుగ రాఖీ అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాఖీ పండుగ వేడుకలు



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ముత్తంగి గ్రామంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది కలిసి శుక్రవారం ముందస్తు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సేవకులు రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వైద్యులు డాక్టర్ దయాకర్ రెడ్డి మరియు ట్రాఫిక్ సిఐ ఏ. వెంకట్ రెడ్డి కి విద్యార్థిని




విద్యార్థులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన టి. స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్వప్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

# సి జి ఆర్ గృహంలో రాఖీ పౌర్ణమి సంబరాలు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఎంతో ఆనందభరితంగా జరిగాయి. సోదరీమణి రాధిక, గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డిలకు రాఖీలు కట్టి ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర%-%సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా, ప్రేమ%-%స్నేహాలకు బలాన్నిచ్చే పవిత్ర పండుగ అని పేర్కొన్నారు. కుటుంబ బంధాలు, స్నేహం, పరస్పర గౌరవం మరింత బలపడేలా, ఇలాంటి వేడుకలు ప్రతి ఇంట్లో జరగాలని ఆకాంక్షించారు.

## ఆశ్రమ పిల్లల శ్రేయస్సు, అభ్యున్నతికై

# నిరంతరం తోడ్పాటు అందిస్తా...

### వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,సామాజిక సేవకులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

### తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ వేడుకలు




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్) రామగుండం తబితా ఆశ్రమంలో శనివారం రాఖీ పండగను పురస్కరించుకుని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రామగుండం తబితా పిల్లల ఆశ్రమంలో రాఖీ పండుగను ఆశ్రమ పిల్లలు మధ్య ఘనంగా నిర్వహించారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలు గా వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సామాజిక సేవకులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి హాజరై పిల్లలతో రాఖీ కట్టించుకుని స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలనుద్దేశించి వ్యల్ల హరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ రాఖి పౌర్ణమి వేడుకలు అంటేనే మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగా అని అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగ అని ఈ రాఖి పౌర్ణమి వేడుకలు తబితా ఆశ్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా ఉందన్నారు. తబితా ఆశ్రమ పిల్లలే రేపటి మేధావులు అని వారి అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలతో తోడ్పాటునందిస్తానన్నారు. ఆశ్రమ పిల్లల ప్రతిభ చురుకుతనం చూసి ముగ్ధుడయ్యానని కొనియాడారు. పిల్లలందరూ కష్టపడి చదువుకొని తాను అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పిల్లల చదువుకు అవసరమైన తోడ్పాటు అన్ని రకాలుగా అందిస్తామన్నారు. అనంతరం మెదటి సారి తబితా ఆశ్రమానికి విచ్చేసిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ వేడుకలలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ లతో పాటు మాజి కొ- అప్షన్ సభ్యులు తస్నిమ్ బాను బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జహిద్ పాషా, వి హెచ్ ఆర్ టీం సభ్యులు రాము, వంశీ,ఉదయ్, శ్రీనివాస్, రాజు, పోచం, ఎరవెల్లి శ్రీనివాస్, కరటే రాములు, రామస్వామి, మరియు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు గడప శ్రీకాంత్, వై. లెనిన్, మల్లికార్జున్, బాదే వెంకటేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో ఘనంగా 65వ జాతీయ

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 65వ వార్షికోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఖని రీగల్ షుమార్ట్ సెంటర్ వద్ద కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి పాల్గొని,జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి తో పాటు మాజీ కార్పొరేటర్ ముస్తఫా మాట్లాడుతూ రాజకీయాల్లో , సమాజంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక యువత దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఉన్నత స్థానం పదవుల్లో ఉన్న వాళ్ళంతా కూడా యువజన కాంగ్రెస్ లో చురుకుగా పనిచేసే ఆ స్థాయికి ఎదిగారని,దేశ భద్రత యువత పైన ఉన్నది కాబట్టే కాంగ్రెస్ పార్టీ యువతకి ప్రాముఖ్యత ఇస్తుందని అన్నారు.. రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘం నాయకులు, పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి దూళికట్ట సతీష్, కుడిదుల శివ బాబుమియా, కళ్యాణి సింహాచలం, దాసరి విజయ్ , నజీముద్దీన్ , బూర్ల శ్రీనివాస్ పంజా శ్రీనివాస్, ఆదేపు దశరథం, కుంట సది, భాస్కర్,అల్లి శంకర్, తౌటం శాంత ,దొంతుల కిరణ్, చొప్పరి శ్రీనివాస్, గంగ మల్లేష్, కన్నాల హరీష్, శివాజీ, రోహిత్ ల తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొంతపల్లి వీరభద్రుడి రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన

### 8 కోట్ల నలభై లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో నిర్మాణం

### ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి పాలకమండలి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరుగాంచిన బొంతపల్లి వీరన్నగూడెం లో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, ఈవో శశిధర్ గుప్తా కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ దినదినాభివృద్ధిలో భాగంగా ఆలయం ముందు రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ రాజగోపురం 9 అంతస్తులు 142 అడుగుల ఎత్తు 8 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఘనమైన చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని అన్ని విధాల సౌకర్యాలు ఉండేలా ఏర్పరచుతున్నట్లు తెలిపారు. ఈ భారీ రాజగోపురం నిర్మాణంతో ఆలయ ప్రతిష్టను దేశవ్యాప్తంగా విస్తరించేలా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్,ఘటాటి భద్రప్ప, శ్రీనివాస్ రెడ్డి, వేణు, శంకర్ యాదవ్,ధర్మకర్తలు పర్యవేక్షకులు సోమయ్య, పాలకమండలి సభ్యులు యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతురాజు, ఆశ, శ్రీనివాస్ గౌడ్, బజరంగ్ సింగ్,పోన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, కోటేశ్వర్ గౌడ్, వీర మల్లేష్, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, శివ నాగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలో భారీగా పెట్టుబడుల లక్ష్యంగా

# నూతన పారిశ్రామిక విధానం



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో నిరుద్యోగ సమస్యను రూపుమాపే విధంగా పెట్టుబడులే లక్ష్యంగా జపాన్ దేశ పరిశ్రమ తోషిబా రుద్రారం పటాన్చెరు నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా లో కొత్త ప్లాంట్ నిర్మాణానికి 560 కోట్ల పెట్టుబడులు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం తోషిబా పరిశ్రమకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం నూతన ప్లాంటు స్థాపనపై శంకుస్థాపన కు హాజరైన కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ జి వెంకటస్వామి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి శాలువా పూల బొకే తో ఘన స్వాగతం పలికిన సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, తోషిబా కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి నాయకులు సుందర్, ఎల్లన్న, సంజయ్, సుధాకర్, రాజు, సురేష్,వెంకట్, నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐటీలో రాఖీ పండుగ వేడుకలు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): గండిపేట్, హైదరాబాద్ %-% ఆగస్టు 2025: బ్రహ్మకుమారీస్, మెహదీపట్నంకు చెందిన సోదరీమణులు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) ని సందర్శించి, రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ. సి. వి. నరసింహులు గారికి, ప్రొఫెసర్ పబోజి సురేష్ గారికి, డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, డాక్టర్ బి సురేష్ కుమార్, జె బాల సుబ్రహ్మణ్యం గారికి మరియు శ్రీ బంగార రెడ్డి గారికి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమం రక్షణ మరియు సోదరభావం వంటి విలువలను నిదర్శనమని వక్తలు తెలిపారు. ఈ సందర్భంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు సమాజంలో శాంతి, ఐకమత్యం, పరస్పర గౌరవం పెంపొందించడంలో రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపాల్ గారు వారి సత్కారాన్ని అభినందిస్తూ, విద్యార్థులు మరియు అధ్యాపకుల్లో సానుకూలమైన విలువలను వ్యాప్తి చేయడంలో వారి కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట్ ఆగస్టు 9 శుభోదయం న్యూస్ (మల్లొడ్డికృష్ణ): విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాపన్నపేట మండల కేంద్రంలో మిన్పూర్ 220/132/33 కేవీ స సబ్ స్టేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ సరఫరా మరియు నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు మొదలైన వాటినిపరిశీలించారు. అంతేకాకుండా, సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలియుగాంతం: కల్కి రాకతో ప్రారంభమయ్యే ధర్మయుగం - స్వామీజీ

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): కాలం వడివడిగా ముందుకు సాగింది. సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం అన్నీ నశించిపోయి, ఇప్పుడు కలియుగం మనల్ని చుట్టిముట్టింది. మానవాళి ధర్మాన్ని మరిచిపోయింది. స్వార్థం, కపటత, పాపాచారాలే ప్రధానమయ్యాయి. 5121 సంవత్సరాలు గడచిన ఈ కలియుగంలో ప్రకృతి సహనం కోల్పోయింది. సూర్యుని జ్వాలలు భూమి మీదికి విరుచుకుపడ్డాయి. నదులు ఆరిపోయాయి. అడవులు మంటల్లో కరిగిపోయాయి. మానవత్వం వాడిపోయిన ఈ తరుణంలో భూమి విలయం అంచులన చేరింది.అయితే, ఇదే శూన్యంలోనుంచి పునర్జన్మ లభించే కాలం ప్రారంభమవుతోంది.ఒకానొక చిన్న ఆశ కనిపించింది. అది





ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ గ్రామం నుండి ప్రారంభమైంది. అక్కడ జన్మించాడు ఒక శిశువు ం ఎవరికీ తెలియకుండా, మౌనంగా. అతని గురించిన ప్రవచనాలు వందల సంవత్సరాలుగా వేదాలలో, పురాణాలలో వినిపిస్తున్నాయి. అతనే కల్కి భగవంతుడు. ఆదినాథ్ శాఖ పీఠాదీశ్వరుడు కల్కిరామ్ మహారాజ్ ఈ మర్మాన్ని ప్రపంచానికి తెలియజేశారు. ఈ మానవ రూపంలో అవతరించిన కల్కి భగవంతుడు, శ్రీపాద వల్లభ ప్రభువుగా ముందే భూమిపై ప్రతిష్ఠింపబడ్డారు. ఇప్పుడు కలియుగాంతంలో ఆయన తన శక్తిని పూర్తిగా వెల్లడించి, ధర్మాన్ని తిరిగి స్థాపించబోతున్నారు" అని చెప్పారు. కల్కి తెల్లటి గుర్రం మీద శస్త్రంతో ప్రళయాన్ని చీల్చుకుంటూ రాబోతున్నాడు. అధర్మాన్ని, కపటత్వాన్ని, భయాన్ని తొలగించబోతున్నాడు. ఆయన రాకతో ప్రపంచంలో ధర్మం, న్యాయం, దయా భావనలు మళ్లీ ఉత్థానం పొందుతాయి.అయితే గందరగోళం మాత్రం కొనసాగుతోంది. ఎందుకంటే, సంభాల్ గ్రామం ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే కాదు ం రాజస్థాన్, ఒడిశా రాష్ట్రాల్లో కూడా ఉంది. ప్రతి చోటా కల్కి అవతారాన్ని తమదిగా చెప్పుకుంటున్నారు. ప్రతి పీఠం, ప్రతి సన్యాసి, తన దృష్టికోణాన్ని ప్రవచిస్తూ ఉంది. కాలక్రమేణా ఈ గందరగోళం ఒక మహా దార్శనిక పోరుగా మారింది. అందరి దృష్టి ఇప్పుడు ఒకే దిశగా ఉంది. కల్కి రాక. కానీ అసలు ప్రశ్న ఇది కాదు %-% "ఎప్పుడు వస్తాడు?" అని కాదు, ప్రశ్న ఇది మనమంతా కల్కి రాకకు సిద్ధంగా ఉన్నామా? ధర్మాన్ని ఆహ్వానించడానికి, స్వయంగా మానవాళి మారాల్సిన అవసరం ఉందని కల్కిరామ్ మహారాజ్ హెచ్చరిస్తున్నారు."శక్తులు భూమిపై దిగివచ్చే ముందు, మన ఆత్మలే మారాలి. శ్రీపాద వల్లభ ప్రభు, మన హృదయాల్లో కల్కిగా జన్మించాలి." అని వారు చెప్పారు.అతడి రాకతో, మానవాళి మళ్లీ శుద్ధి చెందుతుంది. అపోకలిప్స్ అనేది అంతం కాదు అది పునర్జన్మకు ద్వారం. భూమి, మరోసారి పచ్చదనంతో కళకళలాడుతుంది. జలాలు ప్రవహిస్తాయి. ధర్మం మళ్లీ బలపడుతుంది. అది సత్యయుగం యొక్క ప్రారంభం. ఇది కథ కాదు. ఇది ఒక ఆహ్వానం. ప్రతి యుగాంతం ఒక మలుపు మాత్రమే. "కల్కి" అంటే కేవలం ఒక అవతారం కాదు మనలోని నిజమైన మార్పుకు ప్రతీక ఈ కథ, ఒక పురాణ గాథగా కాకుండా, మన అంతర్మనస్సులో మేల్కొనే జ్ఞానరూపంగా చదవాలి.



# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### 420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం

### పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్



రామగుండం మండలం, రిపోర్టర్ -(శుభోదయం న్యూస్) ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటిసి గంట రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కారు కక్ష కారణంగా ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టు పడవు పడిందన్నారు.ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ



కమిటీ కమిటీ నిర్ణయించిందని,రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరి పంటకు, 78,307 ఎకరాల్లో ఆరుతడి పంటలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు.ఎస్సారెస్పీ ఫేజ్-1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కింద 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు ఇస్తామని గత నెలలో చెప్పి, ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు.ఫేజ్-2 ఊసేలేదని చెప్పారు. లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటి అని ప్రశ్నించారు.ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులేకుండా పోయిందని, ఎల్ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తిస్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీరందించామని ప్రగల్బాలు పలుకుతూ గత యాసంగిలో ఆయకట్టుకు నీరందిస్తామని కాంగ్రెస్ ప్రకటించి తుదకు నీరివ్వలేక చేతులెత్తేసిందని అన్నారు. ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత 2022 లోవానకాలం, యాసంగి కలిపి ఏకంగా 24,30,753 లక్షల ఎకరాలు సాగవడం ఎస్సారెస్పీ చరిత్రలోనే రికార్డు..అందేలా సాధ్యమైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవేనని, 2019లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు. కాకతీయ కాలువనే కాదు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసంధానించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నీటితో నింపింది. ప్రస్తుతం ఎస్సారె-స్పీ , ఎల్లంపల్లి, కడెం లో 55 టీఎంసీ లు ఉంటే 550 టీఎంసీ నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి. యూరియాతో పాటు డి ఏ పి , పొటాష్, కాంప్లెక్స్, ఎస్ ఎస్ పి ఎరువులు కలిపి 22 లక్షల మెట్రిక్ టన్నులు ( ఎల్ఎంటి ) ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కానీ రాష్ట్రంలో యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చారని, ఇంకా కావాల్సిన యూరియా 5 లక్షల మెట్రిక్ టన్నులు అందాల్సి ఉందని అన్నారు. యూరియా వాడకం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా అవసరం ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని, పాస్ బుక్ ఆధార్ కార్డు చూపిస్తే ఎకరానికి ఒక బస్తా యూరియా ఇస్తున్నానని చెప్పారు.ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తా కావాలంటే 266 బదులు 350 నుండి 400 వరకు అమ్ముతున్నారని, దానితో పాటు 400 రూపాయలు గంట గోళీలు, లేదా 650 రూపాయలు ట్రై గోల్డ్ తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారని గుర్తు చేశారు.ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడమే, రేవంత్ సర్పంచ్ రైతాంగాన్ని ఆదుకునేందుకు కాళేశ్వరం నుండి నీటిని పంప్ చేసి, రిజర్వాయర్, చెరువు నింపి ఉంటే, రైతు 4 ఎకరాలు ఉంటే 2 ఎకరాలు మాత్రమే పంట వేసిన రైతు, 4 ఎకరాల్లో సాగు చేసే వారిని అన్నారు.రైతులకు సకాలంలో ఎరువులు లేక, లోవోల్టేజ్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయి, అధికారుల చుట్టూ తిరిగితే వ్యవసాయం ఎప్పుడూ చేస్తారు.కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఉండేది కాదు.కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది..? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు.యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి.. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్ స్టాక్‌ను 3 లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి.పంట నిల్వ చేయడానికి తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు.కెసిఆర్ పాలనలో రైతు నాటి వేసినా నుండి పంట కోతల వరకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యవసాయం పండుగ లా సాగింది. 600 రోజుల రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం అంత్యంత బాధాకరం, రైతు ఆత్మహత్య లకు రాష్ట్ర ప్రభుత్వ వైఫ్యలాలే కారణం కాంగ్రెస్ ప్రభుత్వం. రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి నేటి వరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నది రేవంత్ సర్కార్ అందరికీ రుణమాఫీ అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో జరుపుకున్నారని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశాం అన్నారు.ఈ మధ్యలో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతూ 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ప్రెస్ మీట్ లో పదేపదే చెప్పడం జరిగింది, కేసీఆర్ రైతులకు ఇచ్చిన రైతు బంధు లెక్క చేబితే మీరు ఇచ్చింది ఎంతం..?మంత్రి లెక్కలు తెలుసుకోకుండా ప్రజల ముందు ఏది బడితే అది మాట్లాడితే అభాసుపాలవుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, జక్కుల శ్రీకాంత్, గోపు ఐలయ్య, నారాయణ దాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్ కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్, హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు,రమణ, మాచర్ల నరేష్, తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్ కుమార్ సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

# సాధించేలా తీర్చిదిద్దాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



మెదక్ ఆగస్టు 9 శుభోదయం ప్రతినిధి: టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని , కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ ముద్దం సింహ యాదవ్

# నివాసంలో రాఖీ సందడి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 09: ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో రక్షాబంధన్ వేడుకల సందర్భంగా అక్క చెల్లెల తో సందడిగా మారింది. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, ఉదయ్ రాణి, దుర్గా, స్వరూప గౌడ్, ఉమక్క, శశికళ, రోజా, పద్మక్కసునంద, సంతోషి, అఫీజా, దేవి, కొండమ్మ, కమల, ఉమా, లక్ష్మి, మరియమ్మ, మేరీ, విజయ, కమలమ్మ, లక్ష్మి, సీనియర్ మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. కార్పొరేటర్ సతీమణి ముద్దం భాగ్యమ్మ ఆడపడుచులకు కానుకలు ఇచ్చి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపినారు.

# ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్ ) ఆగస్ట్ 09: కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు పికెట్ లోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జనులందరూ అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలు ఉండేటట్లు చూడాలని ప్రత్యేకంగా అమ్మవారిని కోరారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతోష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి నాయకపోడు దినోత్సవం



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా చింతలపూడి మండలం. యర్రగుంటపల్లిలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నాయకపోడు కులస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకపోడు రాష్ట్ర అధ్యక్షులు అప్పిరెడ్డి నాగు మాట్లాడుతూ ఐటిడిఏ సేవలను జిల్లా మొత్తం విస్తరివాలి. ఐటిడిఏ పిఓ క్యాంప్ క్యాంప్ ఆఫీస్ చింతలపూడి మండల "హెడ్ క్వార్టర్లో పెట్టాలి అని డిమాండ్ చేశారు. పాలక మండలి యందు నాయకపోడు కులస్తుల కు సభ్యత్వం కల్పించాలి. ఐటిడిఏ నుంచి వచ్చి సబ్ ప్లాన్ నిధులను నాయకపోడు కులస్తులకు అందించాలి. ఐటిడిఏ నందు నాయకపోడలకు ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. భూమిలేని నాయకపోడి కలస్థులకు, ఆటవీ భూములు కల్పించాలని తెలియచేసారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎం.ఎల్.ఏ సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ నాయకపోడు కులస్తుల సమస్యలు త్వరలో నే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, హనుమంతురావు, మేడి రాములు, పూసి వెంకటలక్ష్మి, దమ్మపేట ఏఎంసీ చైర్మన్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన పి ఫోర్ దత్తత కార్యక్రమం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్) : ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో పి 4 కార్యక్రమంలో భాగంగా కాటమరెడ్డి పల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రాజశ్రీ రెస్టారెంట్ ను ప్రారంభించిన శాసనసభ్యులు, కార్యక్రమానంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన శాసనసభ్యులు, గౌరవ శ్రీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమం అందరూ మార్గదర్శకులుగా చేరి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా బంగారు కుటుంబాన్ని బంటు రమేష్ కుటుంబాన్ని దత్తత తీసుకున్న ఇనుగంటి సుధీర్ బాబు కుటుంబాన్ని అభినందించారు, ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బద్వేల్ ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మికతనిఖీలు....



బద్వేల్ నియోజకవర్గం ప్రతినిధి రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో ప్రైవేట్ హాస్పిటల్ ను అకస్మాత్తుగా తనిఖీలు చేస్తున్న డాక్టర్ ఎస్. రమేష్ ఆర్ బి యస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి కడప. ఈరోజు అనగా9/08/2025 వ తేదీన బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని ప్రైవేట్ ఆసుపత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు, ఈ రోజు డా. ఎస్. రమేష్ గారు పోగ్రామ్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, కడప వారు, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంగ య్య , సూపర్వైజర్ మహబూబ్ బాషా కలిసి బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో, ప్రభుత్వ నిబంధనలు మరియు చెక్‌లిస్ట్‌లో పేర్కొన్న ప్రమాణాల అమలు పరిస్థితిని పరిశీలించారు. అన్ని విభాగాలు, రికార్డులు, వైద్య సౌకర్యాలు, సేవల నాణ్యత మరియు రోగులకు అందిస్తున్న వైద్య విధానాలు విపులంగా పరిశీలించబడ్డాయి.డా. రమేష్ వారు మాట్లాడుతూ, "ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన వైద్యసేవలు అందించాలి. నిబంధనల ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటాము" అని స్పష్టం చేశారు.

## ఏకశిలా నగరంలో ఎన్నికల ప్రచార జోరు.....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్) : ఈరోజు ఒంటిమిట్ట మండలం జడ్పిటిసి అభ్యర్థి.ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి వైయస్సార్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఇరగం రెడ్డి సుబ్బారెడ్డ తరపున కొత్తపల్లి గ్రామపంచాయతీ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరో సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ చైర్మన్ అజయ్ రెడ్డి గారు .రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి. . సిద్ధవటం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాజేశ్వరి గారు . అడ.మాజీ చైర్మన్ గురు మోహన్ . జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మస్తాన్. మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు. గొడుగు బాబు. బద్వేల్ నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు ఎంపీపీలు జెడ్పిటీసీలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి గతంలో రెండుసార్లు ఈ మండలం నుంచి జెడ్పిటిసిగా ఎన్నుకోవడం జరిగిందని.ప్రజల్లో మంచి అభిమానం కలిగిన వ్యక్తిని ప్రజల్లో మంచి పేరు ఉన్నదని ప్రజలందరూ ఆప్యాయతగా సుబ్బారెడ్డి చూస్తున్నారని మంచి మెజారిటీతో సుబ్బారెడ్డి గెలిపిస్తామని ఇక్కడి ప్రజలు చెబుతున్నారని ఆయన అన్నారు.

## బ్రహ్మసాగర్ నుండి ఎడమ కాలువకు
## నీరు విడుదల చేసిన టిడిపి మండల నాయకులు....



బద్వేల్ నియోజకవర్గం ప్రతినిధి రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బ్రహ్మంగారిమఠం మండలంలో చుట్టుపక్కల ఉండే గ్రామాలకు రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి వెళ్ళగానే ఎమ్మెల్యే గారి చొరవతో శనివారం ఎస్ సి వెంకటరామయ్య, డి ఇ మురళి మోహన్, ఏ ఈ నాగేశ్వరరావు, ఎంపిపి వీరనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార సంఘం చైర్మన్గా ఎంపికైన యల్లటూరు సాంబశివారెడ్డి ,ఎస్ ఆర్ శ్రీనువాసుల రెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ, పూజ శివ యాదవ్, సుధాకర్, శీలం నరసింహ గౌడ్, గంగరాజు, ఓబుల్ రెడ్డి నీటిని విడుదల చేశారు.

## కర్ణాటక హైకోర్టు జడ్జిని స్వాగతం పలికి
## ఘనంగా సన్మానించిన ఆర్డీవో తాసిల్దార్




(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: కర్ణాటక హైకోర్టు జడ్జి కన్నెగంటి లలిత ఒక ప్రైవేట్ ఫంక్షన్ నిమిత్తం బాపట్ల రాగా ఆర్డీవో గ్లోరియ తహసీల్దార్ షలీమా మర్యాద పూర్వకంగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో
## ఘనంగా జరిగిన పువ్వాడి జన్మదిన వేడుకలు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఆయన క్యాంపు కార్యాలయం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి తదుపరి పూల మొక్కను బహూకరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఈ కార్యక్రమంలో గాడి మహేంద్ర, ఆవుల నారాయణ , ఇండ్ల నరసింహ రావు , షేక్ చాంద్ బాషా , వేముల జయ రాములు పుప్పాల రాంమూర్తి , రవి , బ్రహ్మనాయుడు తదితర ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో
## పాల్గొన్న కొండిశెట్టి రమణయ్య, పిడుగు శ్రీనివాసులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): గోల్డ్ మర్చంట్ ప్రెసిడెంట్ పోతురాజు వెంకటరత్నం అబ్బాయి ప్రముఖ మెడిక్యూర్ హాస్పిటల్ అధినేత ఎముకల నరాల వైద్య నిపుణులు డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ ఒంగోలు పట్టణంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పామూరు పట్టణ బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య మరియు వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు పాల్గొని డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాలపర్తి రమణయ్య, ఎస్పై దుర్గ, వాయినేని రాఘవ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ నెల 20 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ తెలిపారు.



గురువారం స్థానిక నటరాజ్ సెంటర్ నందు సిపిఐ జాతర బృందం బస్సుయాత్ర కోలాటంతో రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ . ఈ సందర్భంగా ఏపీ ప్రజా నాట్యమండలి ఆట పాటల ద్వారా నిర్వహించిన ప్రచార జాతర ప్రజలను ఆకట్టుకుంది. ప్రజలు పాల్గొని బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టారు. పలు పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పాటలతో కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిపి ఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి కృష్ణ గౌడ్ మరియు , నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అని, నిరంతరం ప్రజల కోసం కష్టపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని పేర్కొన్నారు. కనుక ఈ నెల 20వ తేదీ నుండి ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు టి సి హెచ్ చెన్నయ్య, వైటి ఆంజనేయులు, డీఎస్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి తిరుమలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజర్ ఆర్ రామకృష్ణ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి శివయ్య, దప్పు శీను, లక్ష్మి, విజయ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన
## వేడుకలు పాల్గొన్న కూటమి నాయకులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ నెల్లూరు రోడ్ లోని టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు. ప్రజలకు అండగా నిలిచేవాడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆరోగ్యంగా దీర్ఘాయుష్మంతుడిగా ఉండి ఎన్నో పదవులు పొందాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజలు మన్ననలు పొందాలని కూటమి నేతలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పట్టణ అధ్యక్షులు అమీర్జాన్, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, అడుసు మల్లి ప్రభాకర్, పువ్వాడి రామారావు, గుంటిపల్లి శ్రీను, కాజా రహమతుల్లా, డివి మనోహర్, నొస్సం నాగేంద్ర చారి, రామిశెట్టి సునీల్, మొబీనా మౌలాలి, తోట రవికుమార్, పోక వినోద్, తడికమల సుబ్బారావు, ఆర్ఆర్ రఫీ, ఆవుల రవణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, బండ్ల నారాయణ, చిన్న హజరత్, కొండ నరసింహులు, శేషం మోషే, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న
## జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రముఖ ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ పోతరాజు శ్రీనాథ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,గద్దె సుధాకర్,గద్దె శేషు, గుర్రం వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనువాసులు,వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య , గాడి మహేంద్ర, పుప్పాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నిరంతరం సేవలందిస్తున్న
## ఏకశిరి నరసింహారావుకు ఘన సన్మానం మురళి గౌడ్



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెం మండలం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాకసిరి నరసింహరావుని ఘనంగా సన్మానించిన బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసులు జిల్లా గిరిజన యానాది సంఘం నాయకులు,

## యార్లగడ్డకు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : అన్నచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు మహిళలు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రాఖీలు కట్టారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన తెలుగు మహిళలు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. తమకు అండగా ఉండాలని కాంక్షిస్తూ యార్లగడ్డ కు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి పండుగ జరుపుకున్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని ఈసందర్బంగా యార్లగడ్డ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు, మరియు ముస్తాబాద పిఏసిఎస్ చైర్ పర్సన్ మేడేపల్లి రమ, ముల్పూరి సాయి కళ్యాణి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి, ఉంగుటూరు మండల సెక్రెటరీ గుడ్డేటి సుమతి, గన్నవరం మండలం ఎమ్మెస్ ప్రెసిడెంట్ కోనేరు రామమణి, బోడపాటి శ్రీదేవి, నువ్వుల ప్రమీల,అన్నే ధనలక్ష్మి, బోడపాటి కవిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి దోర్నాల గ్రామంలో జరిగిన ఘటనపై విద్యార్థుల
## తల్లిదండ్రులను పరామర్శించిన శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు





దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం జమ్మిదోర్నాల గ్రామంలో ఈతకు వెళ్ళిన ఘటనలో విద్యార్థులు అద్భుత్ కుమార్, పవన్ ల మృతి విషయం తెలుసుకొని మార్కాపురం ప్రభుత్వ వైద్యశాల వద్ద వారి భౌతికకాయాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు సందర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇరు కుటుంబాలకు చెరో 50,000 రూపాయల చొప్పున లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ దుర్ఘటన విషయాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి గారి మరియు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని ఎరిక్షన్ బాబు గారు భరోసా అందించారు

## కొండబిట్రగుంట ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోండి

(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంటలో వేంచేసిఉన్న శ్రీప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయఅభివృద్ధికి కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న శంకుస్థాపనలకుప్రజలు విశేషంగా తరలివచ్చి ఆలయఅభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలుగుదేశం పార్టీబోగోలు మండలకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు శనివారం ఒకప్రకటనలోకోరారు.





ఆదివారంజరుగుతున్న భూమి పూజ కార్యక్రమాలలో పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయప్రధానకార్యదర్శి ఎం.ఎల్. సి బీదరవిచంద్ర, కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొంటారని చుట్టుపక్కల గ్రామాలలోనిప్రజలు విశేషంగా తరలివచ్చి కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు.

### శతాబ్దాలు గడుస్తున్న వివక్షతకు

# గురి అవుతున్న గిరిజన తెగలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు9న నిర్వహించే ప్రపంచఆదివాసీ దినోత్సవాన్నిశనివారం బోగోలు గ్రామపంచాయతీలోని రామాపురంలో ఆలిండియా ఎరుకులహక్కులపోరాటసమితి జిల్లా ప్రధానకార్యదర్శి కావాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించడం జరిగింది. ఎరుకలవీరుడు ఏకలవ్యని విగ్రహానికిపూల మాలలువేసి నివాళులు అర్పించినఅనంతరం వారు మాట్లాడుతూ శతాబ్దాలుగడుస్తున్న సంచారజీవులైన ఆదివాసీతెగలు నిత్యంవివక్షతకు గురిఅవుతూనే ఉన్నాయన్నారు. పాలకులు, ప్రభుత్వఅధికారులు సభలు, సమావేశాలలో గిరిజనులఅభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామనిచెపుతున్నారేతప్ప కార్యాచరణలోఅభివృద్ధి శూన్యం అన్నారు. మండలకేంద్రానికి కూతవేటు దూరంలోఉన్న రామాపురం 40 ఏళ్లక్రితం ఏర్పడినప్పటికీఇంతవరకు రెవెన్యూరికార్డులలో గ్రామకంఠం గా నమోదుకాకపోవడం అందుకు నిదర్శనం అన్నారు. ఎంపీపీ నిధులనుండి సిమెంటురోడ్డుకు ఐదులక్షలు మంజూరుచేశామని చెప్పినప్పటికీ,ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. వర్షంవస్తే వీధులలోనడిచే పరిస్థితి లేనప్పటికీ పాలకులుఈవైపు కన్నెత్తికూడా చూడడంలేదన్నారు. మండలకార్యాలయానికిఆనుకుని ఉన్న గిరిజనగ్రామమే ఈదుస్థితిలోఉంటే మారుమూలఉండే గిరిజనుల పరిస్థితి చెప్పనవసరంలేదన్నారు. పైకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకలగిరిజనసంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు బోగిరిప్రభాకర్, గిరిజననాయకులు చంద్రబాబు, ఏసేపు, క్రాంతి, సుధాకర్, కోటేశ్వరి పద్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నో నేషనల్ అవార్డులు అందుకున్న ఫోటోగ్రాఫర్

# నాగరాజు ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు





(శుభోదయం న్యూస్): ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలుపుతున్న బాపట్ల జిల్లా మండలం ముత్తాయిపాలెం గ్రామంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్ నాగరాజు, ఈ సందర్భంగా బాపట్ల ప్రజలు మాట్లాడుతూ, ఎన్నో సన్నివేశాలు ఫోటోలు తీసి ఎందరినో ఆకట్టుకున్న నాగరాజు అనేక నేషనల్ అవార్డులు పొంది ఇంకా జనంలో ఒక ప్రత్యేకమైన ఫోటోగ్రాఫర్ గా పేరుపొందిన నాగరాజుకు బాపట్ల నియోజకవర్గం ప్రజలు ఈ రాష్ట్ర ప్రజలు అందరూ కూడా అభినందనలు తెలుపుతున్నారు, అదేవిధంగా ఫోటోగ్రాఫర్ నాగరాజు గిరిజన ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,

### ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ నందు లార్వా సర్వే కార్యక్రమం



దోర్నాల మండలం రిపోర్టర్ అవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం జిల్లా మలేరియా అధికారి గారి ఆదేశాల ప్రకారం,దోర్నాల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ హాస్టల్ నందు లార్వా సర్వ్, నీరు నిలువ ఉన్న ప్రాంతం ను పరిశీలించి, సర్పంచ్ సూరి హారిక గారు మరియు ఎంపీడీఓ గారి సహకారం తో జేసీబీ ద్వారా నీటిని వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది, డాక్టర్ వై ఏ జి ఎన్ కె గారు బాలబాలికలకు, దోమలద్వారా సంక్రామించే వ్యాధులు, మలేరియా, డెంగీ, చికిన్ గున్య, బోధకాలు, మెదడువాపు, లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని, తెలియ చేసారు, ఈ కార్యక్రమం లో ఇబ్రాయెల్, మలేరియా సూపర్ వాయిజర్, హెల్త్ అసిస్టెంట్, జై. వెంకటేశ్వరరెడ్డి, అరుణ ఏ ఎన్ ఎం ఆశ, ప్రెసికిల్లా, హాస్టల్ తెలుగు టీచర్ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మిని గురుకుల

# పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం



తిరుపతి జిల్లా, (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా గూడూరు 9/8/25 శనివారం తేదీన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మిని గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగ బిర్సా ముండా చిత్రపటానికి పూలదండ వేసి ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రియత మరియు సిబ్బంది నివాళు లు అర్పించారు అనంతరము కేకు కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రియత మాట్లాడుతూ ఆదివాసీల చరిత్ర హక్కులు మొదలగునవి వివరంగా తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అంజలి,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థునులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



### గిరిజనుల అభివృద్ధి కి అధికారులు,

# ప్రభుత్వం తోడ్పాటు అందించాలి



తిరుపతి జిల్లా, (శుభోదయం న్యూస్): ఈ రోజు తిరుపతి నగరంలోని గిరిజన భవనం నందు జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభ లో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తలపల మల్లి మాట్లాడారు. గిరిజనుల కోసం ప్రతి నెలలో ఏదో ఒక రోజు గ్రీవెన్స్ డే నిర్వహించి మా గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ గారిని కోరారు. గిరిజన గురుకులాలను అధికారులు పర్యావేక్షణ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తిరుపతి కేంద్రంగా ఐటీడీ ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అత్తూరు చెంగలరాయలు, డీవీఎంసీ మాజీ మెంబర్ మోపూరు అడివయ్యా, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎల్లంపాటి వెంకటరమణ, జిల్లా మహిళా నాయకురాలు ఎలుగోటి రేవతి, తిరుపతి రాములమ్మ పనబాకుల కల్పన పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): కోట రామచంద్రపురం ఐటిడిఏ పేరేడ్ గ్రౌండులో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం (అంతర్జాతీయ ప్రపంచ మూలవాసుల దినోత్సవం) వేడుకలు గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే గిరిజన ప్రాంతాల నుండి మహిళలు, యువకులు, పిల్లలు సాంప్రదాయ దుస్తుల్లో, తమ ప్రత్యేక సాంస్కృతిక ఆచారాలతో తరలి వచ్చి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఆదివాసి పూజలతో సాంప్రదాయ భూదేవి పూజలతో వేడుకలు ప్రారంభించారు . ఈ సందర్భంగా గిరిజనులు తమ జాతి సంప్రదాయాలకు ప్రతీకలైన నృత్యాలు, గీతాలు ప్రదర్శించారు. గిరిజన ఉత్పత్తులు, హస్తకళలు, ఔషధ మూలికల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ జెండాను ఐటిడిఏ పీవో కె. రాములు నాయక్ ఆవిష్కరించగా, ఆదివాసీ జెండాను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం గిరిజన గీతాలను అందరూ సమూహంగా ఆలపించారు. డా. బి.ఆర్. అంబేద్కర్, కుమరం భీమ్, బిర్సా ముండా, సోయం గంగులు, పూరెం సింగరాజు దొర, కారుకొండ సుబారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్డీఏలో తొలి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "ఎన్డీఏ ప్రభుత్వంలో తొలి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించడం గిరిజన సమాజానికి గర్వకారణం. రాష్ట్రం అంతా పండుగ వాతావరణంలో, ఏజెన్సీ ప్రాంతాలన్నింటిలో ఆనందోత్సాహాలతో ఈ వేడుకలు జరుగుతున్నాయి" అన్నారు. తాను గిరిజన కుటుంబంలో పుట్టి, ఇక్కడే పెరిగి, డిగ్రీ వరకు చదివి, శాసనసభ్యుడిగా సేవ చేసే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి అని గిరిజన కుటుంబాలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, విద్య ద్వారానే ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, వెనుకబాటు తనం తొలగి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సూచించారు. "మనము అభివృద్ధి చెందితే జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి" అని చెప్పారు.



ప్రభుత్వ సంకల్పం - పూర్వ వైభవం పునరుద్ధరణ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రానున్న నాలుగేళ్లలో ఏజెన్సీ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, గృహాలు, ఆరోగ్య సదుపాయాలు, తాగునీటి పథకాలు, రహదారులు, విద్యుత్ వంటి అంశాలపై ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని చెప్పారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేక పర్యవేక్షణలో సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి పనులు వేగవంతం చేస్తున్నారని వివరించారు.

ప్రత్యేక కృషి -జీవో నెంబర్ 3

జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అలాగే ఆర్ ఆర్ నిర్వాసితులకు ?1000 కోట్ల ప్యాకేజీ వచ్చేలా కృషి చేసినట్లు వెల్లడించారు. "గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మ శ్రీ, ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఐ.కిషోర్, గిరిజన సంక్షేమ డిడి యన్. శ్రీవిద్య, ఐసిడియస్ పిడి పి.శారద, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ , యం.పి.పి కారం శాంతి, జడ్పిటిసి సభ్యురాలు మొడియం రామతులసి, గ్రామ సర్పంచ్ ఊకే బుజ్జియ్య, ఐటీడీఏ అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,గిరిజన నాయకులు,ఆదివసీ ప్రజలు, వివిధ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం




నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్ ( సైదాపురం ): సైదాపురం మండలం చీకవోలు పంచాయతీ పరిధిలో గిరిజన సంఘాల జేఏసీ మరియు ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయితే గత పది రోజుల నుండి చీకవోలు పంచాయతీ పరిధిలో గల గిరిజన కాలనీ వాసులను ప్రభుత్వ అధికారులు కాలనీలో నివసిస్తున్నటువంటి 80 ఇల్లు తొలగిస్తామని మీరు ఉండేది చెరువు పోరంబోకు భూమి అని అందువలన ఆ ఇళ్లను తొలగిస్తామని దండోర వేయించడం. పై కాలనీలో నివసిస్తున్న అటువంటి గిరిజనులు భయాందోళనకు గురై ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్న తరుణంలో సిపిఎం, మరియు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల జేఏసీ మరియు ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులని కలిసి వారి గోడు విన్నవించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలు నుండి నివసిస్తున్నటువంటి గిరిజన ఇ ల్లను తొలగించాలన్న అధికారుల నిర్ణయాలపై సిఐటియు నాయకులు సిపిఎం నాయకులు కలిసి గిరిజనులకు అండగా నిలుస్తామని సుమారు 80 కుటుంబాలు కలిగిన ఇళ్లను ఎన్నో ఏళ్లగా అక్కడ నివసిస్తున్నటువంటి గిరిజనులకు 1999లో అప్పటి ప్రభుత్వం అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో చెరువు పోరంబోకు అని తెలిసినప్పటికీ అక్కడ నివసిస్తున్నటువంటి ఆదివాసులకు అప్పటి ప్రభుత్వం వారికి ఇళ్లకు పట్టాలిచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను శాంక్షన్ చేయించి ఆ ఆదివాసి కాలనీకు సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలు సిమెంట్ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడి స్కూలు దేవాలయాలు కరెంటు తో కూడిన వీధి దీపాలు ప్రభుత్వం ద్వారానే అనేక విధాలుగా సంక్షేమ పథకాలు గత ప్రభుత్వాలన్నీ కూడా వారికి సహకరించి నిర్మించుకోవడానికి సహకరించినటువంటి ప్రభుత్వాలు ఈరోజు ఆదివాసులు నివసిస్తున్నటువంటి భూమి చెరువు పోరంబోకు భూమిగా ఈనాడు తెలిసిందా అని ప్రజాసంఘాలు మండిపడ్డాయి. దరిదాపు 80 కుటుంబాలు 400 మంది జనాభాతో కూడిన ఇళ్లను కేవలం భూస్వాముల స్వార్థపరులు తో జరుగుతున్నటువంటి కక్షపూరితమైన వ్యవహార శైలిగా బహిరంగంగా తెలుస్తున్నప్పటికీ అధికారులు సైతం అటువంటి వారికే సహకరిస్తున్నారని గిరిజనులు ఎరుకలు, అంటేనే చులకన భావంతో చూడడం సవాబు కాదన్నారుఇట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే చెట్టు పుట్ట కింద ఉంటూ జీవనం సాగించే ఆ నవాయితీ ఉందని తెలిపారు. 80 ఇల్లు కలిగిన 400 మంది జనాభాతో ఉన్నపలంగా ఖాళీ చేయాలంటే వారందరూ ఎక్కడికి పోవాలని ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలంటేనే ఆదివాసులకు ఎంతో కష్టమైన పని కనీసం ప్రభుత్వ అధికారులు నోటీసులు ఇచ్చే ముందు 80 మంది కుటుంబ సభ్యులను 400 జనాభాతో కూడిన వారిని ఎక్కడికి పంపించాలి ? వీరి పరిస్థితి ఏంది అనే ఆలోచన కూడా లేకుండా ప్రభుత్వం నివసిస్తున్నటువంటి ప్రాంతాలలో ప్రభుత్వ భవనాలు గాని ఇతర కర్మాగారాలు గాని రోడ్లు గాని వస్తున్నాయా ఎందువల్ల ఈ ఇండ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు సైతం ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆదివాసులో ఇళ్ల స్థలాలను ఖాళీ చేసే ముందు ఆదివాసులకు ప్రభుత్వం ఉండడానికి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న శైలి కనబడుతుందని నిరుపేదలు అమాయకులు అయినటువంటి గిరిజన ఆదివాసులకు ఎటుపోవాలో తెలియని పరిస్థితుల్లో భయభ్రాంతులకు గురవుతున్నారు అని తెలిపారు.




### బండారు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

# మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణానికి చెందిన బండారు రాజు కుమారుడు చక్రవర్తి వివాహ వేడుకల్లో పాల్గొన మాజీ సింగల్ విండో చైర్మన్ టిడిపి నాయకులు బోయళ్ల నారాయణ రెడ్డి పెళ్లి కుమారుడు అయిన చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరికుటి హనుమంతరావు, పోకల మాలకొండయ్య , మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఆన్సర్ పుట్టినరోజు పేదలకు

# పండ్లు కాయలు పంపిణీ, అన్నదానం



ఒంగోలు, (శుభోదయం న్యూస్): పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలుగా జరుపుకోవడం మంచి సంప్రదాయం మన్న ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కె. సీతారామయ్య అన్నారు. పుట్టినరోజులను ఆర్భాటంగా చేసుకునే ఆనవాయితీ నుండి సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సాగించడం అభినందనీయమని డాక్టర్ సీతారామయ్య అన్నారు. షేక్ అన్సర్ భాష జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం అశరణాలయం నందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, కరోనా సమయంలో కూడా వారి సేవలు ప్రజలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ద్వారా తమ పుట్టినరోజులను జరుపుకుంటే ఇంకొకరికి మేలు చేసినవారు అవుతామని ఆయన పేర్కొన్నారు. మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు పైగా శివం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు తో పాటు నిస్వార్థంగా ప్రతిరోజు ప్రతినిత్యం అనాథలకు యాచుకులకు పేదలకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు పౌష్టి కారంతో కూడిన భోజనం అందించడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో అయినా బత్తిన ఘణ శ్యామ్. తాతా ప్రసాద్. కార్పొరేటర్ మలగా రమేష్ ఎంపీ పిఏ ఓగిరాల వెంకట్రావు బాలకృష్ణ శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. కిట్టు మరియు ఆన్సర్ మిత్రులు పాల్గొన్నారు.

### పువ్వాడి వెంకటేశ్వర్లుకు జన్మదిన

# శుభాకాంక్షలు తెలియజేసిన పిడుగు శ్రీనివాసులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి (రమేష్ శుభోదయం): పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయనకు వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తడికి మల్ల సుబ్బారావు,వాయినేని రాఘవ, గుత్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### పొట్టిపాడు గ్రామంలో

# ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు



శుభోదయం న్యూస్: పొట్టిపాడు గ్రామంలో ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి రవితేజ, ప్రేమ్, చిన్ను, వెంకట్, అభిషేక్, అరుణ్, సాత్విక్ ఈ కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేసి బాణా సంచా వెలిగించారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిమాత అమ్మవారి ఆసిస్సులు అందరి పై ఉండాలి..

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధం శెట్టి వేణుగోపాల్



బనగానపల్లె:- బనగానపల్లి పట్టణం కొండపేట లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం అమ్మవారి యొక్క వ్రత పూజ అలాగే వాసవి అమ్మవారికి డైమండ్ చీర అలంకారము మరియు మహిళలచే మహాలక్ష్మి దేవత అష్టోత్తర పూజా కార్యక్రమం



ఆలయ కమిటీ వారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బనగానపల్లె ఆర్యవైశ్య మహిళలు మరియు పురుషులందరూ కూడా పాల్గొని అమ్మవారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి యొక్క అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి శుక్రవారం లక్కీ డిప్ ద్వారా ఒకరికి అమ్మవారి ఆశీర్వాదంతో వడిబియ్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే దసరా పండుగ వస్తున్న సందర్భంగా దాదాపు 10 లక్షల రూపాయలతో అమ్మవారి శాలను రంగులు వేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాదంశెట్టి వేణుగోపాల్, సెక్రటరీ శ్రీరామ వెంకట సుబ్రహ్మణ్యం, సాయిరాం, చెరువుపల్లె శరత్ మరియు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు..

## "బాబు షూరిటీ మోసం గ్యారంటీ ఇంటి ఇంటికి వంచన...!!!

### ఎమ్మెల్యే వై .బాలనాగి రెడ్డి వై.ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు



కౌతాళం:- మంత్రాలయంనియోజకవర్గం కౌతాళం మండలంలోని చిరుతపల్లి ,మల్లన హట్టి,కరణి,తిప్పల దొడ్డి గ్రామంలో బాబు షూరిటీ ు మోసం గ్యారంటీ కార్యక్రమాని కౌతాళం మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ చారి గారు ఇంటింటికి వంచన కార్యక్రమం నిర్వహించారు...!!! "బాబు షూరిటీ ు మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా దేశాయ్ ప్రహ్లాద్ చారి గారు, మాబుసాబ్ గారు ,పిపి వెంకట్రామి రెడ్డి గారు ఇంటింటికి వెళ్లి మహిళలతో, వృద్ధులతో మాట్లాడారు. ఎవరిని అడిగిన కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు.. ప్రతిదాంట్లో కోతలు పెట్టి పథకాలు కొందరికె ఇస్తున్నారు అని వాపోయారు.. అలాగే ఒక్కరికి కూడా కొత్త పింఛన్లు ఇవ్వలేదని తమ గోడువెళ్లబోసుకున్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని గుర్తు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌతాళం మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు:- ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కర్నూలు లో కేంద్ర సాయిధ బలగాల కవాతు (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) ర్యాలీ

### శాంతియుత వాతవారణం , ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేదుకే ఈ ర్యాలీ.



కర్నూలు:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణంలో భాగంగా ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేందుకే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కేంద్ర సాయిధ బలగాలు , కర్నూలు పట్టణ పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ , కిడ్స్ వరల్డ్ , పూల బజారు, గాంధీ చౌక్ , మించిన్ బజార్, కాంగ్రెస్ ఆఫీసు మీదుగా కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పెందుకు, ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణ సాయం అందిస్తామని, రానున్న వినాయకచవితి , స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ ర్యాలీ లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ విజయ్ కుమార్ వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ పాపరావు కీర్తి, ఇన్ స్పెక్టర్లు బి. రాజు, భారతి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజ రావు, శేషయ్య , మన్సురుద్దీన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ సర్జరీలలో భద్రత ముఖ్యం

# రోగుల సంరక్షణకే పెద్దపీట వేయాలి

### ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవడం ముఖ్యం

### ఉన్న అందాన్ని చెడగొట్టేలా ఉండకూడదు

### సేఫ్‌ప్లాస్ట్-2025 సదస్సులో సీనియర్ వైద్యుల సూచనలు

### టి-హబ్‌లో ఘనంగా ప్రారంభమైన రెండు రోజుల సదస్సు



హైదరాబాద్, ఆగస్టు 9, 2025: సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా, వైద్యశాస్త్రంలో సరికొత్త మార్పులు వస్తున్నా ఇప్పటికీ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, లేజర్ చికిత్సలు, ముఖానికి సంబంధించిన మార్పుల కోసం చేయించుకునే శస్త్రచికిత్సల విషయంలో చాలామంది వెనకడుగు వేస్తున్నారు. దానికి ప్రధాన కారణం.. చేయించుకుంటే ఏమైనా అవుతుందేమోనన్న భయం. రోగుల్లో ఈ భయం రావడానికి కూడా కారణాలు లేకపోలేవు. కొన్నిసార్లు ఈ తరహా చికిత్సల వల్ల కొంతమందికి ఇన్ఫెక్షన్లు రావడం, రకరకాల సమస్యలు తలెత్తడం లాంటివి ఉంటున్నాయి. కుప్పలు తెప్పలుగా




నకిలీ వైద్యులు పుట్టుకురావడం, ఉన్నవారిలో కొందరికి నైపుణ్యాలు లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని వక్తలు పేర్కొన్నారు. రోగులకు ఈస్థటిక్ చికిత్సలు, కాస్మొటిక్ శస్త్రచికిత్సలు, ప్లాస్టిక్ సర్జరీలు అత్యంత సురక్షితంగా చేయడం ఎలాగన్న విషయాన్ని తెలియజేయడమే ప్రధాన ఉద్దేశంగా నగరంలోని టి-హబ్ వేదికగా రెండురోజుల పాటు నిర్వహించే సేఫ్ ప్లాస్ట్-2025 సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన 120 మందికి పైగా ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులతో పాటు విదేశాల నుంచి ఆన్‌లైన్‌లో కూడా కొందరు పాల్గొన్న ఈ సదస్సులో దేశ విదేశాల నుంచి 25 మంది సీనియర్ ప్లాస్టిక్ సర్జన్లు వివిధ అంశాలపై మాట్లాడి అవగాహన కల్పించారు.

ఈ సదస్సులో దుబాయ్‌కి చెందిన ప్రముఖ సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సంజయ్ పరాశర్ మాట్లాడుతూ, "ప్లాస్టిక్, ఈస్థటిక్ సర్జరీలు చాలా సంక్లిష్టమైనవి. కొన్ని సందర్భాల్లో మనం నూటికి నూరుశాతం కృషిచేసినా, ఫలితాలు మాత్రం అలా ఉండకపోవచ్చు. మరికొన్నిసార్లు అనుకోని అవాంతరాలు ఎదురవుతుంటాయి. అలా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాన్ని ఎలా పరిష్కరించుకోవాలో తెలియడం ముఖ్యం. అలాగే అసలు సమస్యకు కారణం ఏంటన్నది కూడా గుర్తించాలి. అసలు ప్రక్రియ ఎలా చేయాలన్నది తగినంత శిక్షణ లేకుండా కేవలం పుస్తకాలు చూసి చేసేయడం కూడా సరికాదు. పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన తర్వాత చేస్తే మాత్రమే రోగులకు అత్యంత సురక్షితంగా చికిత్స చేయగలం. మిగిలిన విభాగాలలో చేసే చికిత్సలు వేరు, ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు చేసే చికిత్సలు వేరు. కాస్త అందంగా కనపడాలని, ఉన్న లోపాన్ని సరిచేయించుకోవాలని వచ్చేవాళ్లకు మనం పూర్తి సంతృప్తి ఇవ్వగలగాలి. అంతే తప్ప ఉన్నదాన్ని కూడా మరికొంత చెడగొడితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. చికిత్స చేసిన తర్వాత ఏదో ఒక కారణంతో ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అవి రాకుండా చూసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా లైపోసక్షన్, కాస్మొటిక్ శస్త్రచికిత్సలు, ముఖం మీద వివిధ భాగాలు అంటే ముక్కు, గడ్డం, బుగ్గలు.. ఇలాంటివి సరిచేయించుకునే చికిత్సలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటివి చాలా సున్నితమైనవి. వీటి విషయంలో ఇప్పుడు చెప్పిన విషయాలన్నింటినీ జాగ్రత్తగా గమనించుకుని రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి" అని చెప్పారు.

పెర్సానిక్స్ కాస్మొటిక్స్, ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురుకర్ణ వేముల మాట్లాడుతూ, "అసలు ఈ చికిత్సలు చేయించుకోవడానికి ఎవరి వద్దకు వెళ్లాలనేది రోగులు ముందుగా నిర్ణయించుకోవాలి. అందుకోసం వాళ్ల ప్రొఫైల్, వెబ్‌సైట్లు, రాష్ట్ర స్థాయిలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లాంటివాటిలో రిజిస్ట్రేషన్లు అన్నీ చూసుకోవాలి. వైద్యుల డిగ్రీల గురించి తెలుసుకోవాలి. ఎంబీబీఎస్, ఎండీ, ఎంసీహెచ్ లాంటివి అన్నీ మంచి డిగ్రీలు. అవికాకుండా ఎఫ్ఐఎస్ఎస్, ఇలాంటి ఏవేవో పేర్లతో ఉండే ఫెలోషిప్‌లు ఉన్నాయంటే మాత్రం కొంత అనుమానించాలి. తగిన శిక్షణ లేని వాళ్లు ఇలాంటి చికిత్సలు చేయడం వల్ల పలురకాల సమస్యలు వస్తున్నాయి. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్నప్పుడు కొంతమందికి తలమీద ఇన్ఫెక్షన్లు వస్తున్నాయి. అలాగే బొటాక్స్, ఫిల్లర్లు, లేజర్ చికిత్సల వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ లేకుండా ఉండాలంటే.. రోగులు ముందుగా తగిన వైద్యుడిని ఎంచుకోవడం ముఖ్యం. అలాగే, ఈస్థటిక్ సర్జరీల గురించి మన దేశంలో ఇంకా శిక్షణ మెరుగుపడాలి. శిక్షణ కార్యక్రమాలు పెంచాలి. బొటాక్స్, ఫిల్లర్స్, లేజర్స్, హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ లాంటి చికిత్సలను అత్యంత సురక్షితంగా చేయాలి. ప్లాస్టిక్ సర్జరీ చేసేటప్పుడు అనుక్షణం అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇది కేవలం అందాన్ని మెరుగుపరిచేది మాత్రమే కాదు.. అనేక సందర్భాలలో ప్రాణాలను సైతం రక్షిస్తుంది. ఇక్కడ దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి, అలాగే విదేశాల నుంచి వచ్చిన సీనియర్లు చెబుతున్న విషయాలేవీ వైద్య పుస్తకాల్లో ఉండవు. వీటిని కేవలం వారి అనుభవాల ద్వారానే తెలుసుకోవాలి. ఈ రంగంలో ఉన్న అత్యుత్తమ వైద్య నిపుణులు తమ అనుభవాలను పాఠాలుగా చెబుతున్నందున వీటినుంచి నేర్చుకుంటే ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు తమ వృత్తి జీవితంలో రాణించగలరు" అని తెలిపారు.

# గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూలులో అరుదైన రెండు శస్త్రచికిత్సలు విజయవంతం



కర్నూలు:- కర్నూలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో , శస్త్రచికిత్స రెండవ విభాగం లో ఇటీవల రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. మొదటి కేసు - బేతంచర్లకు చెందిన సుమలత (25), గత 4 సంవత్సరాలుగా తరచూ రక్త వాంతులు, అధిక మాసిక రక్తస్రావం, ప్యాన్సైటోపెనియా కారణంగా పునరావృత రక్త మార్పిడి తీసుకుంటూ వచ్చారు. గతంలో ఈవిఎల్ బ్యాండింగ్ చేయించుకున్న ఈమెకు 15-07-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 24-07-2025 న స్ప్లీనెక్టమీ అనంతరం స్ప్లీనోరెనల్ షంట్ శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స సమయంలో ప్లీహ (స్ప్లీన్) పరిమాణం 20x15 సెం.మీ., బరువు సుమారు 1.5 కిలోలుగా నమోదైంది. చేర్పు సమయంలో ఆమె ప్లేట్‌లెట్ సంఖ్య కేవలం 46,000 ఉండగా, శస్త్రచికిత్స అనంతరం అది 5 లక్షలకు పెరిగింది. ఆపరేషన్ తరువాత ఎలాంటి సమస్యలు రాకుండా 09-08-2025 న డిశ్చార్జ్ చేశారు. రెండవ కేసు - గోనెగండ్ల కు చెందిన రంగస్వామి (53), మద్యపానం అలవాటు కలవారు, తరచూ కడుపునొప్పితో బాధపడుతూ, క్రానిక్ కేల్సిఫిక్ పాంక్రియాటైటిస్‌గా నిర్ధారణ అయింది. ఈయనను 26-06-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 29-06-2025 న లాటరల్ ప్యాంక్రియాటికో-జెజునోస్టమీ చేశారు. శస్త్రచికిత్సలో పాంక్రియాస్‌లో సుమారు 10 రాళ్లు, అతిపెద్దది 3x2 సెంటీమీటర్ల పరిమాణంలో ఉండటం వంటి అరుదైన అంశం గుర్తించారు. 05-07-2025 న శస్త్రచికిత్స అనంతర సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఈ శస్త్రచికిత్సలను ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయిక్ గారు నిర్వహించారు. వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ ప్రశాంతి మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బృందంలో భాగమయ్యారు. అనస్థీషియా బృందంలో ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ విశాల , ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణలత గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , మరియు సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ శస్త్రచికిత్స బృందాన్ని అభినందించారు.

## డిజిటల్ చెల్లింపు వ్యవస్థ, నగదు రహిత లావాదేవీలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి




ప్రతినిధి:- డిజిటల్ చెల్లింపు వ్యవస్థ గురించి నగదు రహిత లావాదేవీల గురించి అందరు తెలుసుకోవాలని ఆచరించాలని రాఘవేంద్ర రెడ్డి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అన్నారు. కర్నూలు స్థానిక సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ మరియు మహిళా డిగ్రీ కాలేజ్ సెమినార్ హాల్ నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ వి. ఆంజనేయులు పర్యవేక్షణ నిర్వహించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్ మరియు సెయింట్ జోసెఫ్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుందరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్ లో చేర్చబడాలి అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలన్నారు. బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. వర్క్ షాప్ లో రిసోర్ట్స్ పర్సన్స్ వై.బాబురావు ఎస్. నబి రసూల్, ట్రైనర్లు ఎస్ రమేష్, బిసి రాముడు నాయక్ కింది విషయాలపై అవగాహన కల్పించారు. డిపాజిటర్ అభద్రత తొలగింపు, బ్యాంకు మొదటి అడుగు, డిపాజిట్ మరియు డిపాజిట్ ఖాతాల గురించి తెలిపారు. బ్యాంకు ఖాతా తెరవటం లావాదేవీల గురించి అవగాహన కల్పించారు. డిపాజిట్ ఖాతాతో అదనపు ప్రయోజనాల గురించి తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ గురించి తెలిపారు.

## ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం



ఆత్మకూరు:- (ఆగస్టు-9):-ఆత్మకూరు పట్టణంలోని, సిహెచ్సి నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత మరియు సమగ్రమైన ప్రసూతి సంరక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకున్నా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరెంటెండ్ డాక్టర్ ఏ. రాయుడు ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సౌకర్యము, ఉచిత మూత్ర, రక్త పరీక్షలు, మరియు స్కానింగ్ తో పాటు అవసరమైన ఉచిత ప్రోటీన్ పౌడర్లు , టానిక్, మందులు అందజేసినారు. గర్భవతులకు రక్తహీనత, థైరాయిడ్, బిపి, షుగర్ పై ఆరోగ్య అవగాహన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్- ఏ.రాయుడు తెలియజేశారు. గర్భిణీ స్త్రీ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, యోగ మరియు మానసిక ఆనందానికి కలిగించే కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని, జనరల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలియజేశారు. చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ సౌఖత్ మాట్లాడుతూ చిన్న పిల్లల ఎదుగుదల కోసం అవసరమైన ప్రోటీన్ కార్బోహైడ్రేట్ విటమిన్ మినరల్స్ తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీ ఉన్న ఇంట్లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని గమనించి చికిత్స చేయించుకోవాలని లేని పక్షంలో గర్భిణీ స్త్రీ కి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నదని సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి.పెద్ద మస్తానయ్య ఆరోగ్య విద్యను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ రెహానా, గర్భిణీ స్త్రీలు వారి తల్లిదండ్రులు లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊర్లకు వెళ్తున్న నగరవాసులు..




ఎన్‌హెచ్ 65పై నెమ్మదిగా కదులుతున్న వాహనాలు హైదరాబాద్-విజయవాడ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొన్నది. రాఖీ పండుగ, వీకెండ్ కావడంతో హైదరాబాద్ నగరవాసులు ఊళ్లకు వెళ్తున్నారు. దీంతో 65వ జాతీయ రహదారిపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి .హైదరాబాద్: హైదరాబాద్-విజయవాడ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొన్నది. రాఖీ పండుగ, వీకెండ్ కావడంతో హైదరాబాద్ నగరవాసులు ఊళ్లకు వెళ్తున్నారు. దీంతో 65వ జాతీయ రహదారిపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఊర్లకు వెళ్లేందుకు బస్టాప్‌ల వద్ద ప్రజలు బస్సుల కోసం పెద్ద సంఖ్యలో వేచి ఉన్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. ఇక చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొంది.కాగా, రాఖీ పండుగ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ నెకొంది. హైరదాబాద్‌లోని ప్రధాని బస్టాండ్లలో రద్దీ పెరిగింది. ఎంజీబీఎస్, సికింద్రాబాద్ జేబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్‌లో బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షిస్తున్నారు. రద్దీకి అనుగుణంగా రాఖీ స్పెషల్ పేరుతో ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుతున్నది. ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.

# ఆస్పత్రిలో అగ్నిప్రమాదం..




ఒకరు మృతి దేశరాజధాని ఢిల్లీలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించింది.దేశరాజధాని ఢిల్లీలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం) సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికాస్ మార్గ్ లోని కోస్మోస్ ఆస్పత్రి )లో శనివారం మధ్యాహ్నం 12:20 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. సుమారు ఎనిమిది మంది రోగులను సమీపంలోని పుష్పాంజలి ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద కాల్పులు..

## ముగ్గురికి గాయాలు అగ్రరాజ్యం అమెరికా లో మరోసారి తూటా పేలింది. న్యూయార్క్ లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ వద్ద కాల్పుల కలకలం రేగింది.




అగ్రరాజ్యం అమెరికా లో మరోసారి తూటా పేలింది. న్యూయార్క్ లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ వద్ద కాల్పుల కలకలం రేగింది. ఓ దుండగుడు హఠాత్తుగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటన తెల్లవారుజామున 1:20 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) చోటు చేసుకుంది.కాల్పుల ఘటనతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఎలాంటి అభియోగాలు నమోదు చేయలేదు.

# తెగిన తల, పలు చోట్ల శరీర భాగాలు..



మహిళ హత్యపై పోలీసులు దర్యాప్తు ఒక మహిళను దారుణంగా హత్య చేశారు. తలతోపాటు శరీర భాగాలను ముక్కలుగా నరికారు. వాటిని పలు ప్రాంతాల్లో పడేశారు. చేతి భాగాన్ని కుక్క లాక్కెళ్తుండగా స్థానికులు చూసి షాకయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పది ప్రాంతాల్లో పడేసిన శరీర భాగాలను సేకరించారు.బెంగళూరు: ఒక మహిళను దారుణంగా హత్య చేశారు. తలతోపాటు శరీర భాగాలను ముక్కలుగా నరికారు. వాటిని పలు ప్రాంతాల్లో పడేశారు. చేతి భాగాన్ని కుక్క లాక్కెళ్తుండగా స్థానికులు చూసి షాకయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పది ప్రాంతాల్లో పడేసిన శరీర భాగాలను సేకరించారు. కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో ఈ షాకింగ్ సంఘటన జరిగింది. ఆగస్ట్ 7న చింపుగనహళ్లిలోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో చెట్లపొదల నుంచి తెగిన చేతిని ఒక కుక్క రోడ్డుపైకి లాక్కొచ్చింది. ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉన్న మరో చేతిని కూడా స్థానికులు చూసి భయాందోళన చెందారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, లింగపుర రోడ్ వంతెన సమీపంలో పేగు భాగాలు, బెండోన్ నర్సరీ సమీపంలో కడుపు, ఇతర అంతర్గత అవయవాలు కనిపించాయి. జోనిగరహళ్లి సమీపంలో రక్తంతో తడిసిన బ్యాగ్‌తో పాటు ఒక కాలు, సిద్దరబెట్ట, నెగలాల్ మధ్య రోడ్డులో రెండు బ్యాగుల్లో మరిన్ని శరీర భాగాలు పడి ఉన్నాయి.మరోవైపు శుక్రవారం మధ్యాహ్నం సిద్దరబెట్ట సమీపంలో మహిళ తల భాగం బయటపడింది. కొరటగెరె, కోలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని పది ప్రాంతాల్లో పడేసిన మహిళ శరీర భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేతులపై పచ్చబొట్లు, ముఖ ఆనవాళ్ల ద్వారా హతురాలిని 42 ఏళ్ల లక్ష్మీదేవమ్మగా గుర్తించారు.కాగా, బెల్లావికి చెందిన ఆ మహిళ ఆగస్ట్ 3న తన కుమార్తెను చూడటానికి ఉర్దిగెరెకు వెళ్లింది. ఆ రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అదృశ్యంపై భర్త బసవరాజు ఆగస్ట్ 4న బెల్లావి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో లక్ష్మీదేవమ్మను హత్య చేసి మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు ప్రాంతాల్లో పడేయడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

# ఆస్పత్రిలో అగ్నిప్రమాదం.. ఒకరు మృతి




దేశరాజధాని ఢిల్లీలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆస్పత్రిలో అగ్నిప్రమాదంసంభవించింది. దేశరాజధాని ఢిల్లీలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికాస్ మార్గ్ )లోని కోస్మోస్ ఆస్పత్రి లో శనివారం మధ్యాహ్నం 12:20 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. సుమారు ఎనిమిది మంది రోగులను సమీపంలోని పుష్పాంజలి ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ..



మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు.ఎ జాతీయ భద్రతా సలహాదారు (అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది.కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

### పుతిన్‌తో మోదీ ఫోన్ సంభాషణ..

మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను.

భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

### ఏడాది చివరిలో భారత్‌కు పుతిన్

పుతిన్ ఈ ఏడాది చివరిలో భారత్‌ను సందర్శించనున్నారు. ప్రస్తుతం ఆయన పర్యటన తేదీలను ఖరారు చేస్తున్నట్లు మాస్కో పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ గురువారం వెల్లడించారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయ్‌గుతో సమావేశమైన ధోవల్ త్వరలో జరగనున్న పుతిన్ భారత పర్యటనపై భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తిగా, ఆనందంగా ఉందని చెప్పారు.

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత..



రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది.పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.

### పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం..

విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు 232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం దాదాపు %వి%300,000 వరకూ ఉంటుందని అంచనా.

# చంద్రుడిని రెండుసార్లు చుట్టిన ఆస్ట్రోనాట్ జిమ్ లోవెల్ కన్నుమూత



ఆస్ట్రోనాట్ జిమ్ లోవెల్ ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 97 ఏళ్లు. నాసాకు చెందిన జిమ్ లోవెల్.. అపోలో 13 మిషన్‌కు కమాండర్‌గా చేశారు. రెండుసార్లు ఆయన చంద్రుడిని చుట్టి వచ్చాడు.టెక్సాస్ : చంద్రుడి చుట్టూ రెండుసార్లు చక్కర్లు కొట్టిన ప్రఖ్యాత ఆస్ట్రోనాట్ జిమ్ లోవెల్ ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 97 ఏళ్లు. నాసాకు చెందిన ఆస్ట్రోనాట్ జిమ్ లోవెల్.. అపోలో 13 మిషన్‌కు కమాండర్‌గా చేశారు. 1970లో ఆ మిషన్ చేపట్టారు. అయితే ఆ వ్యోమనౌక రోదసిలోకి వెళ్లిన రెండు రోజులకు తీవ్ర ప్రమాదానికి లోనైంది. వ్యోమనౌకలో ఉన్న ఆక్సిజన్ సిలిండర్ పేలడంతో.. అపోలో 13 మిషన్ ప్రమాదంలో పడింది. భూమికి వేల మైళ్ల దూరంలో ఉన్న సమయంలో ఆ ఘటన జరిగింది. కానీ కమాండర్ జిమ్ లోవెల్ చాలా నైపుణ్యంతో అపోలో 13 వ్యోమనౌకను సురక్షితంగా భూమ్మీదకు తీసుకువచ్చారు. మరో ఇద్దరు వ్యోమగాములతో పాటు పసిఫిక్ సముద్రంలో లోవెల్ దిగడాన్ని అప్పట్లో వేలాది మంది ప్రేక్షకులు టీవీలో వీక్షించారు. అపోలో 8 మిషన్‌లో కూడా జిమ్ లోవెల్ భాగస్వామిగా ఉన్నారు. రెండు సార్లు చంద్రుడి వద్దకు వెళ్లిన అతను మాత్రం అక్కడ ల్యాండ్ కాలేదు. అమెరికా అంతరిక్ష కార్యక్రమాలకు జిమ్ ఎంతో ప్రోత్సహం ఇచ్చినట్లు నాసా తాత్కాలిక చీఫ్ సీన్ డఫీ తెలిపారు.చిన్నతనం నుంచి రాకెట్లపై జిమ్ దృష్టిపెట్టాడు. టీనేజ్‌లో స్వయంగా అతను రాకెట్‌ను తయారు చేశాడు. అతని పూర్తి పేరు జేమ్స్ ఆర్థర్ లోవెల్ జూనియర్. 1928 మార్చి 25వ తేదీన జన్మించాడు. అబ్బాయిలకు డైనోసర్లు లేదా విమానాలు నచ్చుతాయని చెప్పేవాడతను. అయితే తనకు విమానాలంటే ఇష్టమనేవాడు. అయిదేళ్ల వయసులో అతని తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తల్లి అతన్ని పెంచిపోషించింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా నేవీలో చేరాడు. కొత్త పైలట్ల వేటలో ఉన్న నేవీకి అతను దొరికాడు. ఫైటర్ పైలట్‌గా అతను శిక్షణ పొందాడు.రాకెట్లపై ఉన్న మోజుతో జిమ్ రెండేళ్లలోనే అన్నాపోలీస్‌లో ఉన్న నేవీ అకాడమీలో చేరాడు. తనతో పాటు హైస్కూల్ చదువుకున్న మారిలిన్ గెర్లాచ్‌ను అతను పెళ్లి చేసుకున్నాడు. వాస్తవానికి శిక్షణ సమయంలో పెళ్లి, గర్ల్‌ఫ్రెండ్స్‌ను ఎంకరేజ్ చేయరు. కానీ మారిలిన్ అతని కోసం ఎదురుచూసింది. 1952లో గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాత అతను ఆమెను పెళ్లాడాడు. 70 ఏళ్లు కలిసి జీవించారు. 2023లో జిమ్ భార్య మారిలిన్ కన్నుమూసింది.

# టీనేజ్ కూతురుపై తండ్రి అత్యాచారం..



ప్రసవించిన శిశువును చెట్లపొదల్లో పారవేత టీనేజ్ కూతురుపై తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. గర్భం దాల్చిన ఆ బాలిక బిడ్డకు జన్మనిచ్చింది. తండ్రి ఆ శిశువును చెట్లపొదల్లో పడేసి పారిపోయాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు.భోపాల్: టీనేజ్ కూతురుపై తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. గర్భం దాల్చిన ఆ బాలిక బిడ్డకు జన్మనిచ్చింది. తండ్రి ఆ శిశువును చెట్లపొదల్లో పడేసి పారిపోయాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో చెట్లపొదల వద్ద చీమలు కుడుతున్న శిశువును స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఆ శిశువుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, చెట్ల పొదల్లో శిశువును పారవేయడంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 16 ఏళ్ల బాలిక ఆ బిడ్డకు జన్మనిచ్చినట్లు తెలుసుకున్నారు. క్లినిక్‌లో చికిత్స పొందుతున్న ఆమెను ప్రశ్నించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పని చేసినప్పుడు తండ్రి తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆ బాలిక ఆరోపించింది. గర్భం దాల్చడంతో ఇంటి వద్ద కాన్పు చేయించాడని తెలిపింది. తాను అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు శిశువును ఎత్తుకెళ్లి చెట్ల పొదల్లో పడేసి పారిపోయాడని చెప్పింది.మరోవైపు నిందితుడి కోసం పోలీసులు వెతికారు. శుక్రవారం అతడ్ని అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ శిశువుకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. శిశువు, జన్మనిచ్చిన బాలిక, నిందితుడి డీఎన్ఏ నమూనాలను పరీక్ష కోసం పంపినట్లు వెల్లడించారు

# మొలకెత్తిన మెంతులను రోజూ తింటే ఎన్నో లాభాలు..



అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.. మెంతులను మనం రోజూ పలు రకాల వంటల్లో వేస్తుంటాం. ఆయుర్వేద పరంగా మెంతులు మనకు అనేక లాభాలను అందిస్తాయి. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మెంతులను ఉపయోగించి పలు ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంటారు. మెంతులను మనం రోజూ పలు రకాల వంటల్లో వేస్తుంటాం. ఆయుర్వేద పరంగా మెంతులు మనకు అనేక లాభాలను అందిస్తాయి. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మెంతులను ఉపయోగించి పలు ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంటారు. అందులో భాగంగానే రోజూ మెంతులను నానబెట్టి తినాలని లేదా కనీసం మెంతుల నీళ్లను అయినా తాగాలని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మెంతులు కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలను కలిగిస్తాయి. కనుక అలాంటి వారు మెంతులను తినలేరు. మెంతుల నీళ్లను కూడా తాగలేరు. కానీ వారితోపాటు ఎవరైనా సరే మెంతులను మొలకెత్తించి తినవచ్చు. ఇవి రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తరువాత వాటిని మొలకెత్తించి రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

మెంతులను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే ఫైబర్, గలాక్టోమనన్, ఇతర సమ్మేళనాలు రక్తంలో గ్లూకోజ్ విడుదలయ్యే ప్రక్రియను నెమ్మదింపజేస్తాయి. దీంతో భోజనం చేసిన వెంటనే షుగర్ లెవల్స్ పెరగకుండా చూసుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి మొలకెత్తిన మెంతులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటుంటే ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. మొలకెత్తిన మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ మలబద్దకాన్ని తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. జీర్ణాశయంలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తగ్గుతుంది.

### బరువు తగ్గేందుకు..

మొలకెత్తిన మెంతులను తినడం వల్ల క్యాలరీలు చాలా తక్కువగా, ఫైబర్ అధికంగా లభిస్తాయి. దీని వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు రోజూ మొలకెత్తిన మెంతులను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ మెంతుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

మొలకెత్తిన మెంతులను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పోటు ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అలాగే వీటిల్లో ఉండే పొటాషియం శరరీంలో రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మెంతుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాచి. అందువల్ల వీటిని మొలకెత్తించి తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా మొలకెత్తిన మెంతులను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు